Bhavani Publication Trust https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

కావలెను

ప్రజాతీర్పు The people's Verdict తెలుగు జాతీయ దినపత్రిక

The Largest Circulated Telugu Fortnightly

సామాజిక, రాజకీయాలపై అవగాహన ఉన్న ఉత్సహావంతులైన యువకులు జర్నలిస్టులుగా ఎదిగే గొప్ప సదావకాశం..

కేంద్ర, రాష్ట ప్రభుత్వాల గుర్తింపు పొందిన ప్రజాతీర్పు దినపత్రికలో తెలంగాణలోని అన్ని జిల్లాల్లో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, కంట్రీబ్యూటర్లు, అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్లు, సర్క్యులేషన్ ఇన్‌చార్జిలు కావలెను

వెంటనే కావలెను • బ్యూరో ఇన్‌చార్జిలు • స్టాఫ్ రిపోర్టర్లు ఆర్‌సి ఇన్‌చార్జిలు • మండల రిపోర్టర్లు

అనుభవం ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును

ఆసక్తి ఉన్న వారు మీ పూర్తి బయోడేటా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపగలరు

8309979541, 9885353018, 9494659622

సంపుటి : 26 | సంచిక : 278 | హైదరాబాద్ | శుక్రవారం 21 ఆగస్టు 2026 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## సోషల్ మీడియాలో మంత్రుల పనితీరు ఎంత?

### కేబినెట్ మంత్రులకు ప్రధాని కార్యాలయం 'పనితీరు నివేదిక'

### సీల్డ్ కవర్లలో నివేదికలు అందజేసిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

సభలు, దంచికొట్టే ప్రసంగాల కాలం నుంచి రాజకీయాలు, రాజకీయ చర్చలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికలపైకి మారుతున్నాయి. యువతతో పార్టీ, ప్రభుత్వ సంబంధాలను బలోపేతం చేసుకోవాలంటే సోషల్ మీడియానే అత్యంత ప్రధానమని మోదీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం సోషల్ మీడియా

- మిగతా 2వ పేజీలో




## జార్ఖండ్ 'రద్దు' నోటిఫికేషన్లపై స్టే

### సోరెన్ సర్కార్‌కు హైకోర్టులో ఎదురుదెబ్బ

**రాంచీ, ఆగస్టు 20**

జార్ఖండ్ పబ్లిక్ సర్విసు కమిషన్(జేపీఎస్సీ) పరీక్షల వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. జార్ఖండ్ హైకోర్టులో హేమంత్ సోరెన్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. 11వ, 13వ జేపీఎస్సీ పరీక్షల ద్వారా జరిగిన ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ల అమలుపై న్యాయస్థానం స్టే విధించింది. ఫుడ్ సేఫ్టీ అధికారుల నియామకాలను రద్దు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వు అమలుపై కూడా స్టే విధించింది. నియమకాలను రద్దు చేస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు

- మిగతా 2వ పేజీలో



# రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

### ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఎవరికీ ప్రయోజనం ఉండదు

- న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు ఈ సమస్యలను పరిష్కరించలేవు
- సెప్టెంబర్‌లో 4 రాష్ట్రాల సీఎంలతో ఢిల్లీలో భేటీ నిర్వహిస్తాం
- సదరన్ కౌన్సిల్ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**చెన్నై, ఆగస్టు 20**

దక్షిణాది రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి దేశ ప్రగతికి మూలాధారమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. జలవివాదాలను న్యాయస్థానాలు, ట్రిబ్యునళ్లు పరిష్కరించలేవని.. పరస్పర సంప్రదింపులతోనే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడుకోవడం తప్పు కాదని.. అయితే ఆ నెపంతో నీటిని సముద్రంలోకి వదిలేస్తూ ఏళ్ల తరబడి వివాదాలు కొనసాగిస్తే ఏ ఒక్కరికీ ప్రయోజనం ఉండదన్నారు. అందుకే తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, కర్ణాటక మధ్య నెలకొన్న జల వివాదాలపై చర్చించడానికి సెప్టెంబర్ తొలి వారంలో ఢిల్లీలో ఆయా రాష్ట్రాల సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని అమిత్ షా ప్రకటించారు. తమిళనాడులోని మహాబలిపురంలో గురువారం జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. ఈ భేటీలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క (సీఎం రేవంత్‌రెడ్డి విదేశీ పర్యటనకు వెళ్లడంతో), తమిళనాడు సీఎం సి.జోసెఫ్ విజయ్, ఏపీ సీఎం చంద్రబాబు, కర్ణాటక సీఎం డి.కె.శివకుమార్, కేరళ వి.డి.సతీశన్,

- మిగతా 2వ పేజీలో



## కృష్ణా జలాలతో సస్యశ్యామలం

### ప్రతి పల్లెకు -పులిచింతల ప్రాజెక్టు సాగు నీరు

- రైతు కుటుంబంలో వెలుగులు నింపుతాం
- 15 రోజుల్లో అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



**హుజూర్‌నగర్, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

కృష్ణాజలాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా నని నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లాలోని హుజూర్‌నగ ర్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చింతలపాలెం మండలంలో 1648 కోట్లతో 53వేల ఎకరాలకు నీరు అం దించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాం కెనాల్ లిఫ్ట్ అతిపెద్ద ఇరిగేషన్ ప్రాజెక్ట్ అన్నా రు. కృష్ణా నది మీద నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాం కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ వ్యయం 1,648 కోట్లు కాగా

- మిగతా 2వ పేజీలో




## 22ఏ వ్యవహారంపై స్వతంత్ర న్యాయవిచారణ జరిపించాలి

### వేల సంఖ్యలో ప్రైవేటు ఆస్తులను ఆ జాబితాలో చేర్చారు

### రాహుల్‌గాంధీకి హరీశ్‌రావు బహిరంగ లేఖ

2

22ఏ భూముల నిషేధిత జాబితా వ్యవహారంలో స్వతంత్ర న్యాయ విచారణ జరిపించాలని భారాస శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి గురువారం ఆయన బహిరంగ లేఖ రాశారు. "సెక్షన్ 22ఏ అనేది నిషేధిత భూముల రిజిస్ట్రేషన్‌ను ఆపడానికి తెచ్చిన చట్టం. ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టించి వసూళ్లకు పాల్పడడానికి కాదు.



## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

### భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

**కరీంనగర్, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

విద్యా వ్యవస్థను కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మందికి చెల్లించాల్సిన రూ.12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని మండిపడ్డారు. విద్యార్థుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో కరీంనగర్‌లో గురువారం 'స్టూడెంట్ మార్చ్' నిర్వహించారు. తెలంగాణ చౌక్ నుంచి కలెక్టరేట్ వరకు వందల మంది విద్యార్థులతో భారీ ప్రదర్శన చేపట్టారు. కలెక్టరేట్ ఎదుట 'ఫీజుల బకాయి.. భాజపా లడాయి' పేరిట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రామచందర్‌రావు మాట్లాడుతూ.. 'విద్యార్థులకు ఫీజు బకాయిలు అందక కళాశాల

- మిగతా 2వ పేజీలో



## కాల్‌సెంటర్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తాం

### '22ఏ'పై నిరంతర పర్యవేక్షణ..

### అధికారులు ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని పనిచేయాలి : మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

'22ఏ' నిషేధిత భూముల అంశంలో ప్రజల నుంచి కాల్ సెంటర్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. దరఖాస్తుదారుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ప్రత్యేక టాస్క్‌గా తీసుకొని పర్యవేక్షణ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. '22ఏ' సమస్యలపై

- మిగతా 2వ పేజీలో



## పొంగులేటీ.. అసెంబ్లీ వద్ద చర్చకు రాలేదే?

### భూ భారతి అవకతవకలు బయటపడతాయనా?

### భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి

**హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

భూ భారతి ద్వారా రూ.లక్షల కోట్ల అక్రమాలు, అవినీతి జరుగుతున్నాయని వాటిపై చర్చించేందుకు అసెంబ్లీ వద్దకు తాను హాజరైనా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎందుకు రాలేదని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం అసెంబ్లీ మీడియా

- మిగతా 2వ పేజీలో

# కృష్ణా జలాలతో సస్యశ్యామలం

(మొదటి పేజీ తరువాయి)

ఈ లిఫ్ట్ ఇరిగేషన్ 16 మెగా వాట్ల 4 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయడం ద్వారా మఠంపల్లి మండలంలో 9 గ్రామాలలో 20,466 ఎకరాలకు, మేళ్లచెరువు మండలంలో 5 గ్రా మాలలో 15,829 ఎకరాలకు, చింతలపాలెం మండలంలో 9 గ్రామాలలో 16,705 ఎకరాలకు ఈ విధంగా 53వేల ఎకరాలకు సా గునీరు అందిస్తున్నట్టు తెలిపారు. 191 ఎకరాల రైతుల భూములను కొనుగోలు చేసి వారికి నష్టపరిహారంగా 60 కోట్లు చెల్లించమని, నాగార్జున సాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో పులిచింతల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను వినియోగించుకుని పలు గ్రామాలను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ నాటికీ ప్రాజెక్టు రూఫ్ టాప్ లెవెల్, పంప్ హౌస్ పనులు పూర్తి అవుతాయని వీలైనంత తొందరగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని కాంట్రాక్టర్ ను మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. అనంతరం మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామంలో రోడ్లకు శంకుస్థాపన చేశారు. పాలకీడు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. పాలకీడు మండలంలో జవహర్ జాన్ పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు 600 కోట్లతో నిర్మాణం జరుగుతుందని సుమారు పదివేల ఎకరాల భూములకు సాగునీరు అందుతుందని తెలిపారు. గుడుగుంట్లపాలెం నుండి ఎల్లాపురం స్టేజి వరకు రూ.18 కోట్లతో డబల్ రోడ్లకు శంకుస్థాపన చేశారు. అంతకు ముందు హుజూర్ నగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఏడు మండలాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరు అయిన రూ.7,53,450 విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

### సన్న బియ్యం ఇచ్చిన ప్రజా ప్రభుత్వానిదే

రాష్ట్రంలో పేదలందరికీ సన్న బియ్యం ఇచ్చిన ఘనత ఈ ప్రజా ప్రభుత్వానిదేనని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.



గురువారం సూర్యాపేట కలెక్టరేట్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక అర్హులైన ఎందరో పేదలు ఇబ్బంది పడ్డారని మండిపడ్డారు. తాను మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి పౌరసరఫరాల శాఖను ప్రజల చెంతకు చేర్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ దుకాణాల ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని దాదాపు 80 నుండి 90 శాతం మంది ప్రజలు తినలేకపోయేవారని, ఆ బియ్యాన్ని కేవలం ఐదు, పది రూపాయలకే అమ్ముకోవడం లేదా రీసైక్లింగ్ చేసి బీర్ల కంపెనీలకు, కోళ్ల ఫారాలకు తరలించేవారని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కొత్తగా 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చిందని, తద్వారా లబ్ధిదారుల సంఖ్యను పెంచామని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.06 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే 15 రోజుల్లో సూర్యాపేట జిల్లాలోని అరులైన ప్రతి ఒక్క కుటుంబానికీ రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావ తిరెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, పెరిక కార్పొరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే నరసింహ, అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, డి సి ఓ మోహన్ బాబు, గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, సూర్యాపేట ఆర్డిఓ వేణుమాధవ్ అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటీ.. అసెంబ్లీ వద్ద చర్చకు రాలేదే?

(మొదటి పేజీ తరువాయి)

పాయింట్ వద్ద.. అంతకుముందు గన్‌పార్క్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. ఉదయం 11:30 గంటలకు ఆయన గన్‌పార్కుకు చేరుకుని అమరవీరులకు నివాళులర్పించారు. తర్వాత ఎమ్మెల్సీలు ఏవీఎన్ రెడ్డి, మల్క కొమరయ్య తదితరులతో కలిసి అసెంబ్లీకి పాదయాత్రగా బయల్దేరారు. ప్రవేశ ద్వారం వద్ద పోలీసులు.. నేతలకు మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. చివరకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను మాత్రమే అసెంబ్లీ లోపలికి అనుమతించారు. 'భూ భారతిలో అవినీతి జరుగుతోంది. పొంగులేటి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కలిసి సాగిస్తున్న దోపిడీకి సంబంధించి అనేక అంశాలపై నేను మాట్లాడా.

తాటాకు చప్పుళ్లకు భయపడనని, ఆధారాలు ఉంటే తీసుకు రావాలని పొంగులేటి సవాలు విసిరారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద బహిరంగ చర్చకు రావాలని నేను బుధవారమే ఆయనకు ప్రతిసవాల్ విసిరా. మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు వేచి చూశా. కానీ మంత్రి చర్చకు రాలేదు. వేల ఎకరాలను నిబంధనలకు విరుద్ధంగా 22ఏ జాబితాలో చేర్చారు. జాబితాలోంచి తొలగించడానికి 30 నుంచి 40 శాతం కమీషన్‌లు గుంజుతున్నారు. ఈ విషయాలన్నింటిపై రాహుల్‌గాంధీకి బహిరంగ లేఖ రాస్తాం. భూ భారతి పేరుతో జరుగుతున్న దోపిడీపై ఈడీ, సీబీఐ, లోకాయుక్తకు ఫిర్యాదు చేస్తాం. ధైర్యం ఉంటే ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలి' అని పేర్కొన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు రాహుల్‌గాంధీకి లేఖ రాయడం ఒక నాటకమని, ఆయనకు నిజాయతీ ఉంటే ఫీనిక్స్ కంపెనీ భూ లావాదేవీలు, పొంగులేటి కంపెనీలపై కాన్‌ఫ్లిక్ట్ ఆఫ్ ఇంట్రెస్ట్ అంశాలపై సీబీఐ, ఈడీలకు లేఖ రాయాలని సవాలు విసిరారు. రెవెన్యూ మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేసే వరకు భాజపా పోరాటాన్ని కొనసాగిస్తుందని మహేశ్వర్‌రెడ్డి స్పష్టంచేశారు.

## విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిన కాంగ్రెస్ ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

యాజమాన్యాలు ఒరిజినల్ సర్టిఫికెట్లను ఇవ్వడం నిలిపి వేస్తున్నాయి. దీంతో విద్యార్థులు పైచదువులకు, ఉద్యోగావకాశాలకు దూరమవుతూ మానసికంగా ఆందోళనకు గురవుతున్నారు. బ్రిటిషర్లు స్థాపించిన కాంగ్రెస్ పార్టీకి దేశంపట్ల, వందేమాతరం పట్ల గౌరవం లేదు. రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో అన్ని స్థానాల్లోనూ ఒంటరిగానే పోటీ చేస్తాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, యువమోర్చా రాష్ట్రాధ్యక్షుడు గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎలుకల బెడద... పాముల భయం

### అంగన్వాడి పరిస్థితి అధ్వానం..

హుస్నాబాద్ ఆగస్టు 20 రవీందర్ ప్రజా తీర్పు

హుస్నాబాద్ పట్టణంలోని ఒకటో వార్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రం సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతోంది. చిన్నారులకు పౌష్టికాహారం అందించి, వారి ప్రాథమిక విద్యకు బాటలు వేయాల్సిన కేంద్రం కనీస వసతులు లేక అవస్థలు పడుతోంది. భవనం నిర్మాణం చేపట్టి సంవత్సరాలు గడుస్తున్నా సమస్యలు పరిష్కారం కాకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

2024లో ఎమ్మెల్యే కోటా నుంచి రూ.6.50 లక్షలు మంజూరు చేసి అంగన్వాడీ కేంద్రం భవన నిర్మాణం చేపట్టినప్పటికీ, పనులు పూర్తికాకుండానే కాంట్రాక్టర్ చేతులెత్తేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. భవనంలో కనీసం ఫ్లోరింగ్ కూడా ఏర్పాటు చేయకపోవడంతో చిన్నారులు మట్టినేలపైనే కూర్చొని ఆడుకోవాల్సిన దుస్థితి నెలకొంది.ఫ్లోరింగ్ లేకపోవడంతో భవనం కింద ఎలుకలు రంధ్రాలు చేసి లోపలికి వస్తున్నాయని తల్లిదండ్రులు చెబుతున్నారు. అంతేకాకుండా అప్పుడప్పుడు పాములు కూడా అంగన్వాడీ కేంద్రంలోకి వస్తుండటంతో చిన్నారులను కేంద్రానికి పంపాలంటేనే భయపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారుల భద్రతకు ముప్పు పొంచి ఉన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రంలో నిల్వ ఉంచే గుడ్లు, పిండి పదార్థాలు, పౌష్టికాహారాన్ని ఎలుకలు పాడు చేస్తున్నాయని సమాచారం. గర్భిణీలు, బాలింతలు, పసిపిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం ఇలా వృథా అవుతుండటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికీ, వాటి ఫలితం లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులతో పాటు గర్భిణీలు, బాలింతలకు కనీసం మరుగుదొడ్డి సౌకర్యం కూడా లేకపోవడం దారుణమని వార్డు ప్రజలు అంటున్నారు. ఒకవైపు అసంపూర్తి భవనం, మరోవైపు ఫ్లోరింగ్ లేకపోవడం, ఎలుకలు, పాముల బెడద, మరుగుదొడ్డి సౌకర్యం లేకపోవడం వంటి సమస్యలతో కేంద్రం నిర్వహణ ఎలా కొనసాగుతుందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ నిధులతో నిర్మించిన అంగన్వాడీ భవనం అసంపూర్తిగా ఉండటానికి కారణం ఏమిటి..? పనులు మధ్యలోనే నిలిచిపోతే సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోలేదు..? చిన్నారుల భద్రతకు ముప్పు ఉన్నా ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదు..? మంజూరైన నిధులు పూర్తిగా వినియోగించారా..? పనులు పూర్తికాకుండానే బిల్లులు చెల్లించారా.. అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి అంగన్వాడీ కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని, ఫ్లోరింగ్, మరుగుదొడ్డి, భద్రతా చర్యలు చేపట్టి చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు సురక్షిత వాతావరణం కల్పించాలని వార్డు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.. సీడీపీఓ సుశీల

సమస్యల వలయంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం విషయంలో హుస్నాబాద్ సీడీపీఓ సుశీల వివరణ కోరగా కేంద్రంలో సమస్యలు ఉన్న విషయం వాస్తవమేనని, అయితే ఈ విషయాన్ని తమ ఉన్నతాధికారులకు రిపోర్ట్ పంపడంతో పాటు స్థానిక కౌన్సిలర్ చెన్నబోయిన అనూషవిద్యాసాగర్ దృష్టికి తీసూకెళ్లామని త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు చెప్పారు.

# బోడుప్పల్ - బొల్లి గూడెం ప్రధాన రహదారిపైన అక్రమ నిర్మాణాల దర్జా... చూసీ చూడనట్లు అధికారులు!

- రోడ్డు విస్తరణ తీర్మానానికే తూట్లు... బోడుప్పల్‌లో అక్రమ కట్టడాల జోరు.
- అనుమతులు లేకుండానే నిర్మాణాలు... బోడుప్పల్ టౌన్ ప్లానింగ్‌పై ప్రశ్నల వర్షం.
- అక్రమ కట్టడాలకు రాజకీయ అండా?... బోడుప్పల్‌లో స్థానికుల తీవ్ర ఆరోపణ..ప్రధాన రహదారిపై యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు.
- టౌన్ ప్లానింగ్ నిద్రలోనా?... అక్రమ కట్టడాలతో కబ్జా అవుతున్న బోడుప్పల్.





మేడిపల్లి, ఆగస్టు 19. (ప్రజాతీర్పు)

బోడుప్పల్ సర్కిల్ పరిధిలో అక్రమ కట్టడాలు రోజురోజుకీ పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. బొల్లిగూడెం వెళ్లే ప్రధాన రహదారి పక్కన ఎలాంటి పూర్తి అనుమతులు లేకుండానే నిర్మాణాలు కొనసాగుతున్నాయని వారు చెబుతున్నారు. ఓ మాజీ నాయకుడి అండదండలతోనే ఈ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులను వివరణ కోరగా, సంబంధిత నిర్మాణానికి పూర్తి స్థాయి అనుమతి లేదని తెలిపినట్లు సమాచారం. రోడ్డు విస్తరణకు తీర్మానం జరిగిన ప్రాంతంలోనే నిర్మాణాలు కొనసాగుతుండటం పై స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ కట్టడాలను అడ్డుకోవడంలో బోడుప్పల్ సర్కిల్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శిస్తూ, వెంటనే విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 22ఏ వ్యవహారంపై స్వతంత్ర న్యాయవిచారణ జరిపించాలి

హైదరాబాద్, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)

జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ సహా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్‌ఎండీఏ అనుమతులున్న వేల ప్రైవేటు ఆస్తులను ఏకపక్షంగా 22ఏ జాబితాలో పెడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం వేధింపులకు పాల్పడుతోంది. దీన్ని అడ్డంపెట్టుకొని రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్లు వసూలు చేస్తున్నారు. ఓఆర్ఆర్ చుట్టుపక్కల భూములపై వివాదాలు సృష్టించి.. రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్‌కు ఇవ్వాలని యజమానులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ప్రైవేటు వ్యక్తుల లాభం కోసం ఇంత కుంభకోణం జరుగుతున్నా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశంపై చర్యలు తీసుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. 2023 డిసెంబరు నుంచి ఇప్పటి వరకు నిషేధిత జాబితాలో చేర్చిన, తొలగించిన ప్రతి భూమిపైనా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ జరిపించాలి. తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలి. ఈ దోపిడీపై మీరు వెంటనే జోక్యం చేసుకోకపోతే.. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు" అని ఆ లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు.

## రాష్ట్రాల జల వివాదాలకు చర్చలే శరణ్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నతాధికారులు పాల్గొన్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 2013లో కృష్ణా జలాల పంపిణీపై తీర్పును ప్రకటించగా, ఇంకా ఆ తీర్పును నోటిఫై చేయలేదని కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ఈ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. 10 నిమిషాల్లో జరగాల్సిన పని 13 ఏళ్లు గడిచినా పరిష్కారం కాలేదని, ట్రిబ్యునల్ తీర్పును నొటిఫై చేయకపోయినా..ఆ తీర్పులో జరిపిన కేటాయింపుల ఆధారంగా కృష్ణా జలాలను వాడుకోవడానికి అనుమతించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నీటి కేటాయింపులు లేకుండా తెలంగాణ నిర్మిస్తున్న పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టును అడ్డుకోవాలని ఆయన కోరగా చర్చలతో ఈ వివాదాన్ని పరిష్కరించుకోవాలని అమిత్‌షా సూచించారు. పోలవరం ప్రాజెక్టు నుంచే గోదావరికావేరి అనుసంధానం చేపట్టాలని ఏపీ సీఎం చంద్రబాబు కోరారు. పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టు వివాదాన్ని పరిష్కరించుకోవాలని కేంద్ర మంత్రి అమిత్ షా సూచించగా అన్ని ప్రాజెక్టులపై చర్చించి ఏకాభిప్రాయానికి వద్దామని చంద్రబాబు సూచించారు. పాలమూరురంగారెడ్డి, తుమ్మిడిహెట్టి, గోదావరికావేరి అనుసంధానం ప్రాజెక్టులతోపాటు బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పును నోటిఫై చేసే అంశంపై సెప్టెంబర్‌లో ఢిల్లీలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర సీఎంలతో సమావేశం నిర్వహిస్తామని ఈ సందర్భంగా అమిత్ షా ప్రకటించారు. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

### ఏపీతెలంగాణ విభజన అంశాలపై..

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న ఆస్తులు, అప్పుల విభజన, ఇతర పెండింగ్ సమస్యలను కేంద్ర హోంశాఖ సంప్రదింపులతో త్వరలోనే పరిష్కరించుకోవడానికి రెండు రాష్ట్రాల ప్రతినిధులు సమ్మతించారు.

## సోషల్ మీడియాలో మంత్రుల పనితీరు ఎంత?

(మొదటి పేజీ తరువాయి)

వేదికల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రధాని సహా కేంద్ర మంత్రులందరూ ఫేస్‌బుక్ , ఇన్‌స్టాగ్రామ్, లింక్డ్‌ఇన్, 'ఎక్స్'అనే 4 ప్రధాన వేదికల ద్వారా ప్రజలతో మమేకం కావాలని, ఎల్లప్పుడూ అప్‌డేట్స్ ఇస్తూ సోషల్‌మీడియాలో క్రియాశీలకంగా ఉండాలని స్పష్టం చేశారు. ఇప్పటివరకు సోషల్ మీడియా మాధ్యమాల్లో కేంద్ర మంత్రుల పనితీరు, క్రియాశీలత ఎలా ఉందనే దానిపై ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంఓ) ఒక అధ్యయనం చేయించింది. నివేదికను సిద్ధం చేసింది. బుధవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ప్రధాని మోదీ ఈ నివేదికలను సీల్డ్ కవర్లలో మంత్రులకు వ్యక్తిగతంగా అందజేశారు. ఈ రిపోర్టులో మే 1 నుంచి ఆగస్టు 15 వరకు మంత్రులు సోషల్ మీడియాలోని నాలుగు వేదికలపై చూపిన క్రియాశీలతను సమగ్రంగా విశ్లేషించారు. మంత్రులు పెట్టిన పోస్టులు, వివిధ అంశాలపై వారి వైఖరి, కామెంట్లు, స్పందనలను ఇందులో లెక్కగట్టారు. తోటి మంత్రులతో పోలిస్తే, అలాగే ప్రతిపక్ష నేతలతో పోలిస్తే సదరు మంత్రి ఏ స్థాయిలో యాక్టివ్‌గా ఉన్నారు? అనే దానికి సంబంధించిన నిష్పాక్షికమైన, పోల్చదగిన నివేదికను ప్రధానమంత్రి కార్యాలయం రూపొందించినట్లు సమాచారం.

ఈ రిపోర్టును మంత్రులంతా తీవ్రంగా, బాధ్యతగా తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్లు తెలిసింది. ఆధునిక సమాచార వ్యవస్థలైన ఈ సోషల్ మీడియా వేదికలు ఎంతటి కీలక పాత్ర పోషిస్తున్నాయో మంత్రులకు ప్రధాని మరోసారి సుదీర్ఘంగా వివరించారు. ఈ డిజిటల్ వేదికలను సమర్థవంతంగా వాడుకోవాలన్నారు. సోషల్ మీడియా ప్రచారంతోపాటు, యాక్టివ్‌గా ఉండటంలోనూ ప్రధాని మోదీ స్వయంగా ఆదర్శంగా నిలిచారు. పీఎంఓ రూపొందించిన ఈ 'పర్ఫార్మెన్స్ రిపోర్ట్'ర్యాంకింగ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ అందరికంటే ముందు వరుసలో నిలిచి అగ్రస్థానాన్ని దక్కించుకున్నారని తెలిసింది.

## జార్ఖండ్ 'రద్దు' నోటిఫికేషన్లపై స్టే

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై హైకోర్టు గురువారం విచారణ చేపట్టింది. నోటిఫికేషన్లపై స్టే విధించింది. సెప్టెంబర్ 15లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయడంతోపాటు స్పందనను తెలియజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే, ఏ అభ్యర్థి నియామకంలోనైనా అక్రమాలు జరిగినట్లు విచారణలో తేలితే, ఆ వ్యక్తి తదుపరి పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని, ఉద్యోగాన్ని కోల్పోతారని న్యాయస్థానం స్పష్టం చేసింది. జేపీఎస్సీ ద్వారా జరిగిన నియామకాలను ప్రభుత్వం రద్దు చేయడం సహజ న్యాయ సూత్రాలను ఉల్లంఘించడమేనని కోర్టు గుర్తించినట్లు పిటిషనర్ల తరఫు న్యాయవాది చెప్పారు. కోర్టు స్టే వల్ల 450 మంది అభ్యర్థులకు ఉపశమనం లభించిందని అన్నారు. పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ విద్యార్థులు 25 రోజులపాటు చేపట్టిన ఆందోళన నేపథ్యంలో, 2014 నుంచి జేపీఎస్సీ, ఒక అవుట్‌సోర్స్ ఏజెన్సీ నిర్వహించిన 45 పరీక్షలను రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రద్దు చేసింది.

## కాల్‌సెంటర్‌కు వచ్చిన ప్రతి ఫిర్యాదునూ పరిష్కరిస్తాం

కాల్ సెంటర్‌కు వస్తున్న ఫిర్యాదులు, వాటి పరిష్కారం... తదితర విషయాలపై అధికారులతో మంత్రి గురువారం టెలి కాన్ఫరెన్స్‌లో సమీక్ష నిర్వహించారు. నాలుగు జిల్లాల్లో '22ఏ' అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 400 ఫోన్లు వచ్చినట్లు అధికారులు మంత్రికి తెలిపారు. "కాల్‌సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకూడదు. దరఖాస్తుదారుల పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు పంపించాలి. సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలి. కాల్‌సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదును స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలి. నిజానిజాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాలి. అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలి. ఇప్పటికే వివిధ స్థాయుల్లో అధికారుల వద్ద ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి. కొత్తగా వచ్చే దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు కార్యాచరణ రూపొందించుకోవాలి" అని మంత్రి దిశానిర్దేశం చేశారు.

భూ సమస్యలను పరిష్కరించడానికి శుక్రవారం నుంచి మంత్రి పొంగులేటి జిల్లాలవారీగా సమీక్షలు నిర్వహించనున్నారు. ఏ జిల్లా పరిధిలో ఆ జిల్లా సమీక్ష జరగనుంది. ఇందులో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు పాల్గొననున్నారు. ఆ ప్రాంతాలకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలను భాగస్వాములను చేయనున్నారు. రెవెన్యూ అంశాలతోపాటు ఇందిరమ్మ ఇళ్లు, హౌసింగ్ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక తదితర అంశాలపై కూడా చర్చించనున్నారు. శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షను జగిత్యాలలో నిర్వహిస్తున్నారు. శనివారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్షను ఆ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు.

# దేశ భవితకు పునాది వేసిన నేత రాజీవ్ గాంధీ..

- రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 20.**




నేడు ప్రపంచ దేశాలతో పోటీపడి ప్రపంచం గర్వించే విధంగా భారతదేశం ఎదగడానికి కారణం దివంగత నేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ ఈరోజు సాఫ్ట్ వేర్ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందని అన్నారు. లక్షలాదిమంది నైపుణ్యం పెంచుకొని ప్రపంచ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు వయసు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేశారని అన్నారు. దేశ ఐక్యత కోసం రాజీవ్ గాంధీ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు సమగ్రతకు పాటుపడాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు, సౌళ్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజాతీర్పు తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 20**

భారత మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని తాండూర్ మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ తాండూర్ మండల అధ్యక్షులు పట్టెం విష్ణుకళ్యాణ్ ఆధ్వర్యంలో తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూర్ మాజీ ఎంపీపీ సిరంగి శంకర్, తాండూర్ గ్రామ సర్పంచ్ ముడిమడుగుల సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.డి. ఈసా, కిష్టంపేట సర్పంచ్ సార్ల తిరుపతి, కాసిపేట సర్పంచ్ వనజ గోవర్ధన్, సింగిల్ విండో డైరెక్టర్ మసాడి తిరుపతి, ఉప సర్పంచులు డాక్టర్ సత్యం, నల్లుల మహేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాత నాగరాజు, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఝాన్సీ రాణి, యూత్ కాంగ్రెస్ తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి పురం శెట్టి అరుణ్, వార్డు సభ్యులు పులగం శ్రీకాంత్, నాయకులు కంపల్లి శ్రీనివాస్, నియాజ్, ప్రశాంత్, ముహ రాజేశం, నరేందర్, ప్రసాద్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలి

- నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

**(వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 20**

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన "ఫీజుల బకాయి -- బీజేపీ లడాయి"కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తో కలిసి నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 12 వేల కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో అనేక మంది విద్యార్థులు తమ విద్యా సర్టిఫికెట్లు పొందలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు కాలేజీ యాజమాన్యాలకు ఫీజు బకాయిలు అందకపోవడంతో సిబ్బందికి జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడి, కొన్ని విద్యాసంస్థలు మూసివేత అంచున ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో నిర్లక్ష్యం చేసిందని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే విధానాన్ని కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని విమర్శించారు. గల్లీ నుంచి అసెంబ్లీ వరకు విద్యార్థుల సమస్యలపై బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను పూర్తిగా విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేసే వరకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని తెలిపారు. విద్యార్థులకు భరోసా కల్పించడంతో పాటు, ప్రభుత్వం మెడలు వంచేలా బీజేపీ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని అన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు బీజేపీ పోరాటం ఆగదని శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు కుండె గణేష్ , జిల్లా ఇన్‌చార్జ్ శాంత కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం, మాజీ అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సంఘ నరేష్, మాజీ ఎమ్మెల్యే శోభక్క, డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు తో పాటు కార్పొరేటర్లు, విద్యార్థులు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తాండూరులో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

**(రాంపెల్లి చంద్రశేఖర్ ప్రజా తీర్పు, తాండూర్ మండలం రిపోర్టర్) ఆగస్టు 20**

భారత మాజీ ప్రధాని, దివంగత శ్రీ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశంలో సాంకేతికత, ఆధునికతకు బాటలు వేసి, యువతకు స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలు, ఆలోచనలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ పెద్దబోయిన శంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ మహేందర్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, వైస్ ప్రెసిడెంట్లు శంకర్ గౌడ్, షేక్ మోమిన్ అలీ, ప్రధాన కార్యదర్శులు నవీన్ పటేల్, కటికల మల్లేష్, కార్యదర్శి సాంబయ్య, సేవాదళ్ నాయకుడు ఇందురీ గట్టయ్య, ఎగ్జిక్యూటివ్ సభ్యులు గాజుల రమేష్, పెద్దబోయిన రవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మహేందర్, సర్పంచులు ఆకుల వెంకన్న, గాట్ల నర్సయ్య, ఉపసర్పంచ్ గాజుల రామ్మోహన్, నాయకులు మామిడాల రాజేశం, మద్దికుంట చందు, వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకుడు ఓడ్నాల మల్లేష్, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేగ స్వామి, మైనార్టీ నాయకులు షేక్ అహ్మద్, జావిద్, పున్నం గౌడ్, వెంక గౌడ్, మాసడి సత్తయ్య, ఓడ్నాల ఆనంద్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా గొల్లపల్లి రజినీకాంత్...

- గ్రామ స్థాయి నుంచి జిల్లా వరకు ఎదిగిన గొల్లపల్లి రజనీకాంత్...

**కురవి ఆగస్టు 20 (ప్రజా తీర్పు విలేఖరి)**



మహబూబాబాద్ జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా కురవి మండలం బలపాల గ్రామానికి చెందిన గొల్లపల్లి రజినీకాంత్ ఎన్నిక కావడం జరిగింది.ఎన్నిక పట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గొల్లపల్లి రజినీకాంత్ కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఎస్సీ,ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ,వారి సమస్యల పరిష్కారం,ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా కృషి చేయడంలో తనవంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు.బలపాల గ్రామానికి చెందిన వ్యక్తి జిల్లా స్థాయి కీలక కమిటీలో సభ్యుడిగా ఎన్నిక కావడం గ్రామానికి,కురవి మండలానికి గర్వకారణమని పేర్కొన్నారు.

## దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిరదిలోని లంబడితాండ-ణ లో సీసీ కెమెరాల ఏర్పాటు

దేవపూర్ ఎస్సై గంగారాం

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 20**



గ్రామంలో నేను సైతం లో భాగంగా నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఎస్ఐ గంగారం,ప్రజల భద్రతకు సీసీ కెమెరాలు ఎంతో కీలకమని దేవపూర్ ఎస్ఐ గంగారం అన్నారు. గురువారం కాసిపేట మండలంలోని లంబాడి తండా డి లో నివసిస్తున్న అజ్మీర తిరుపతి నేను సైతం లో బాగంగా నూతనంగా నాలుగు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. అజ్మీర తిరుపతి,ని దేవపూర్ ఎస్ఐ గారు ప్రత్యేకంగా అభినందించి, శాలువతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ గంగారం మాట్లాడుతూ నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, ట్రాఫిక్ నియంత్రణతో పాటు ప్రజల భద్రతలలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్థాయి అని తెలిపారు. అజ్మీర తిరుపతి ని ఆదర్శంగా తెసుకొని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేర నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రత భావం పెరుగుతుందని సూచించారు. పోలీసు శాఖకు ప్రజల సహకారం ఉంటే నేరాలను మరింత సమర్థవంతంగా అరికట్ట వచ్చని ఎస్ఐ గంగారం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు




## బాదురుపల్లి సందయకుంట చెరువుపై అక్రమ షెడ్డు నిర్మాణం.. అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం

**దుండిగల్, ఆగస్టు 20 ప్రజా తీర్పు**

దుండిగల్ పరిధిలోని బాదురుపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 62లో ఉన్న సందయకుంట చెరువును ఆక్రమించి సుమారు 1,000 గజాల విస్తీర్ణంలో భారీ అక్రమ షెడ్డు నిర్మాణం చేపట్టారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. చెరువు భూమిని ఆక్రమించి నిర్మాణం చేపట్టినట్లు స్థానికులు ఆరోపిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదులు చేయడంతో పాటు ఆన్‌లైన్‌లోనూ ఫిర్యాదులు నమోదు చేసినప్పటికీ ఇప్పటివరకు సమస్యకు శాశ్వత పరిష్కారం కనిపించకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు ఆక్రమణలకు గురవుతుంటే అధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల పరిసర ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు, భూకబ్జాలపై ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో సందయకుంట చెరువు ఆక్రమణ ఆరోపణలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కొత్తగా విధుల్లోకి వచ్చిన అధికారులు, సిబ్బంది సైతం గతంలో జరిగిన ఫిర్యాదులు, చర్యలపై సమగ్రంగా పరిశీలించి ప్రభుత్వ భూములను రక్షించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు. అధికారులపై గతంలో అవినీతి ఆరోపణలు, ఏసీబీ చర్యలు జరిగిన సందర్భాలు ఉన్నప్పటికీ అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు కనిపించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ప్రజలు అంటున్నారు. కొందరు అధికారులు అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఫిర్యాదు చేసినప్పుడు నోటీసులు ఇచ్చామని చెప్పడం, ఆ తర్వాత నిర్మాణాలు కొనసాగుతున్నా పట్టించుకోకపోవడం ఏమిటని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రభుత్వ భూములు, చెరువులు కబ్జాకు గురైతే భవిష్యత్‌లో వాటిని కాపాడేది ఎవరు? అని ప్రశ్నిస్తున్నారు. సందయకుంట చెరువు సర్వే నంబర్ 62లోని భూమిపై సమగ్ర సర్వే నిర్వహించి, నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా? చెరువు భూమి ఆక్రమణకు గురైందా? అనే అంశాలను అధికారులు బహిరంగంగా వెల్లడించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమణ నిజమని తేలితే నిర్మాణాన్ని తొలగించి చెరువు భూమిని పరిరక్షించాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు వచ్చిన ప్రతిసారీ కేవలం నోటీసులతో సరిపెట్టకుండా, ప్రభుత్వ ఆస్తులను కాపాడేలా కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# భారత రత్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి

కురవి మండలంలో ఘనంగా నివాళులు

**కురవి ఆగస్టు 20 (ప్రజా తీర్పు విలేఖరి)**



భారతదేశ మాజీ ప్రధాని,ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేసిన స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను కురవి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగాని శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశం కోసం రాజీవ్ గాంధీ అందించిన సేవలను స్మరించుకున్నారు.యువతకు దేశ నిర్మాణంలో కీలక పాత్ర కల్పించాలనే ఆలోచనతో పాటు,భారతదేశాన్ని సాంకేతికంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ఆయన తీసుకున్న నిర్ణయాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి గా ఉన్న సమయంలో కంప్యూటర్,టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం,దేశంలో సమాచార సాంకేతికతకు బలమైన పునాది వేయడం,విద్యా రంగంలో సంస్కరణలకు ప్రోత్సాహం ఇవ్వడం,గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించడం వంటి అనేక కీలక చర్యలు చేపట్టారని నాయకులు గుర్తు చేశారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన ఆయన యువతకు రాజకీయాల్లో మరింత ప్రాధాన్యత కల్పించేందుకు కృషి చేశారని తెలిపారు.అదేవిధంగా 18 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించిన నిర్ణయం దేశ ప్రజాస్వామ్యంలో యువత భాగస్వామ్యాన్ని పెంచిన చారిత్రాత్మక అడుగు గా నాయకులు పేర్కొన్నారు.పంచాయతీ రాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం,గ్రామస్థాయిలో ప్రజలకు మరింత అధికారాన్ని అందించాలనే ఆలోచనకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాజీవ్ గాంధీ స్థానిక ప్రజాస్వామ్యానికి బలమైన పునాది వేశారని అన్నారు.సాంకేతిక పరిజ్ఞానం ప్రతి సామాన్యుడికి అందుబాటులోకి రావాలని,భారతదేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి ఎదగాలని ఆయన కలలు కన్నారని నాయకులు తెలిపారు.నేడు దేశంలో కనిపిస్తున్న సమాచార సాంకేతిక విప్లవానికి ఆయన తీసుకున్న అనేక నిర్ణయాలు పునాది వేశాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ నాయక్,మాజీ జడ్పీటీసీ, మాజీ కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,కురవి మండల సమన్వయ కమిటీ చైర్మన్ అంబటి వీరభద్రం గౌడ్,కురవి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, కురవి సర్పంచుల పోరం అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రాము నాయక్,జిల్లా కాంగ్రెస్ పార్టీ కోశాధికారి గార్లపాటి వెంకటరెడ్డి,కురవి టౌన్ అధ్యక్షులు నారాయణ రాజేందర్ కుమార్,ఆలయ ధర్మకర్త దొంగల జనార్ధన్ రెడ్డి,మోదుగుల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనబత్తుల ఉపేందర్, బస్వ మనోహార్ (మణి),లాలు నాయక్,శ్రీనివాస్,బెడద వీరన్న,కామిండ్ల వీరన్న,కామిండ్ల వెంకటేశ్వర్లు,కురవి మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ జయంతి.. కాంగ్రెస్ శ్రేణుల ఘన నివాళి

- దేశ ప్రగతికి రాజీవ్ చూపిన బాట...
- రాజీవ్ ఆశయాలతో ముందుకు సాగుదాం...

**కూకట్‌పల్లి,ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**



దివంగత ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో గురువారం ఘనంగా నిర్వహించారు. కె.పి.హెచ్.బి., మూసాపేట్, బాలానగర్, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించి ఆయన సేవలను స్మరించుకున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్, కేపీహెబీ డివిజన్ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కిలారు శ్రీనివాస్‌బాబు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ దేశాభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని అన్నారు. యువతకు పెద్దపీట వేస్తూ దేశ భవిష్యత్తుకు బాటలు వేసిన దార్శనిక నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. సాంకేతిక రంగంలో భారతదేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో నిలిచిపోతుందని పేర్కొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జలసిరి పామ్ పండు గుంతకు ముగ్గు పోసిన సర్పంచ్

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

యాదగిరిగుట్ట మండలంలో కాచారం గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా ఈరోజు కాచారం సుంచు మల్లయ్య రైతు వ్యవసాయ భూమిలో జల సిరి పామ్ పండు గుంత కు ముగ్గు గ్రామ సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డి ముగ్గు పోసి ఎంపీడీవో నవీన్ మాట్లాడుతూ వర్షాలు ఎల్లోని ప్రభావంతో తక్కువ కురవడంతో రైతులకు పంటలు సాగు చేసుకునుటకు ఇబ్బందిగా ఉన్నందున ప్రభుత్వం జలసిరి పథకం కింద 1,60,000 పామ్ పండు మంజూరు చేసి భూగర్భ జలాలు పెంచేందుకు దోహద పడుతాయని ఆయన తెలియజేశారు ఈ పథకం ద్వారా కూలీలకు పని కల్పించి వారికి జీవనోపాధి కల్పించినట్లు అవుతుందని ఆయన తెలియజేశారు గ్రామంలో రైతులు అధికంగా జలసిరి పామ్ పండు గుంతలు తవ్వుకొని వాటి నుండి వర్షపు నీటిని ఆకట్టుకొని భూగర్భ జలాల కు తోడ్పడతాయని తెలియజేశారు ఏ కార్యక్రమానికి ఏపీవో నరసయ్య సి ఈ రాజశేఖర్ టి ఏ వెంకటేష్ ప్రేమలత వెంకట్ నారాయణ వార్డు మెంబర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## భారతరత్న రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 20**

టేకులపల్లి:భారతదేశాన్ని ఆధునికత వైపు నడిపించిన దార్శనిక నాయకుడు, యువతకు స్ఫూర్తిప్రదాత, ఆధునిక భారత నిర్మాణానికి విశేష కృషి చేసిన భారతరత్న, మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం టేకులపల్లి బోడు క్రాస్ రోడ్డు సెంటర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి, సాంకేతిక రంగ పురోగతికి, యువత అభ్యున్నతికి చేసిన విశేష కృషిని స్మరించుకున్నారు.రాజీవ్ గాంధీ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేయాలని నాయకులు పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లక్కినేని శ్యామ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలే ప్రసాద్, ఆత్మ కమిటీ చైర్మన్ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్యానాయక్,పోశాలు, బానోత్ భద్రు,కృష్ణార్జునరావు, లక్ష్మయ్య,ముచ్చా సుధాకర్,వెంకన్న,అఫ్రోజ్, కోరంహనుమంతు,సైదులు,వినయ్, లవకుమార్,ఉమేష్,శేఖర్,హచ్చు, ఖానా,నిశాంత్, శ్యామ్,తదితరులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ కళాశాల బంద్ విజయవంతం

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

యాదగిరిగుట్ట మండలం కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల బంధు మద్దతు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాలు విద్యార్థులకు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి చట్టాన్ని జీవోను నిలుపుదల చేయాలని పాలిటెక్ని క్ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం విద్యార్థులకు న్యాయం చేయాలని ఐటి విద్యార్థి విద్యార్థులు పాలిటెక్నిక్ విద్యార్థుల ఒకే చట్టం జీవో రూపొందించి ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యార్థులకు వారి యొక్క భవిష్యత్తు నష్టపోకుండా ఉండడం కోసం విద్యార్థులు విద్యార్థిని కలసి కళాశాల నుండి ర్యాలీగా ఆలేరు ఎమ్మెల్యే నివాసానికి ర్యాలీగా వెళ్లి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ను కలసి విద్యార్థుల సమస్యల పై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విద్యార్థులు విన్నవించుకున్నారు అసెంబ్లీలో పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం వారి సమస్యల పైన మాట్లాడి చర్చించి ముఖ్యమంత్రితో పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం జరగకుండా న్యాయం చేస్తానని ఈ సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఈ సందర్భంగా విద్యార్థుల తో మాట్లాడి విద్యార్థులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు కళాశాల విద్యార్థులు విద్యార్థులు పాల్గొని కళాశాల బంద్ విజయవంతం చేసిన చేసినారు.



## ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**కోరుట్ల, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

ఎయిడ్స్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రి ఐసీటీసీ సెంటర్ సిబ్బంది సూచించారు.గురువారం ఐసీటీసీ సెంటర్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా హెచ్ఐవీ/ఎయిడ్స్ వ్యాప్తి, వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అపోహలు--వాస్తవాలు తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు.హెచ్ఐవీపై సరైన అవగాహన కలిగి ఉండటం ద్వారా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. విద్యార్థులు తమ కుటుంబ సభ్యులు, స్నేహితుల్లోనూ ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు.సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ సందీప్, ఐసీటీసీ సెంటర్ కౌన్సిలర్ మల్లికార్జున్, ల్యాబ్ టెక్నీషియన్ మొహమ్మద్ సాజీద్ అలీ, ఎన్జీవో ప్రతినిధులు శంకర్, రమ్య, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## గార్లలో మండల సర్వసభ్య సమావేశం .. హాజరైన ప్రభుత్వ అధికారులు..

- ప్రజా ప్రతినిధులు

**(పగడాల రామారావు. ప్రజా తీర్పు గార్ల మండల ప్రతినిధి) ఆగస్టు 20**




గార్ల: స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మంగమ్మ సమావేశాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల పరిధిలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజలకు అందుతున్న సేవలపై సమీక్ష నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల వివరాలను సమావేశంలో వెల్లడించారు. మండలంలోని సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీవో మంగమ్మ సూచించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారుసమావేశంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు

**కురవి ఆగస్టు 20(ప్రజా తీర్పు విలేఖరి)**

మాజీ మంత్రి డీఎస్ రెడ్యా నాయక్ కు జర్నలిస్టులు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపి,శాలువా కప్పి సన్మానించి,పుష్పగుచ్ఛం అందజేసారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల జర్నలిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బేతమల్ల సహదేవ్,టీయూడబ్ల్యూ(ఐజేయు)కురవి మండల ఉపాధ్యక్షులు గండమాల రోశయ్య,సీరోలు మండల ప్రధాన కార్యదర్శి మడ్డి వీరన్న గౌడ్,నాయకులు పొన్నెబోయిన వెంకన్న,బానోత్ దేవేందర్,చిన్నగూడూరు ఆంధ్రప్రభ డోర్నకల్ ఇన్‌చార్జి బోయిని నరేందర్,ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా నాయకులు ఆజ్మీర కోటేష్,తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథపురంలో ప్రాథమిక వైద్యశాలకు ఎమ్మెల్యే బీర్ల హామీ

**యాదాద్రి భువనగిరి, ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

రాజపేట మండల లో రఘునాథపురం గ్రామంలో కానుగంటి పద్మ నరసింహారెడ్డి రఘునాథపురం గ్రామంలో 6000 జనాభా ఉన్న గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయుటకు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రాథమిక దవఖాన నిర్మాణం చేయుటకు దాతలు కానుగంటి పద్మ నరసింహారెడ్డి ముందుకు వచ్చి మూడు కోట్ల రూపాయలు ఇచ్చినందుకు వారిని ఎమ్మెల్యే అభినందించి గ్రామానికి దాతల సహకారంతో మరింత అభివృద్ధి గ్రామాన్ని చేసుకోవచ్చని తెలియజేస్తూ జిల్లా కలెక్టర్ కి లెటర్ ద్వారా ఫోన్ ద్వారా స్వయంగా మాట్లాడి చెప్పడంతో రాజాపేట ఎమ్మార్వో సర్వే చేపించి జిల్లా అధికారులకు నివేదికలు పంపించినారు చెప్పిన వెంటనే ప్రభుత్వ దవఖాన మంజూరు గూర్చి ప్రతిపాదనలు వైద్యా ఆరోగ్య శాఖకు పంపవలసిందిగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దాతలు హాస్పిటల్ కు వారి కుటుంబ సభ్యుల పేరున ప్రభుత్వానికి నిర్మాణం చేసి ఇవ్వడానికి ముందుకు వచ్చినందుకు కలెక్టర్ స్పందించి జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారిని ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేసి రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ పంపించవలసిందిగా ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఈ కార్యక్రమంలో రఘునాథపురం మాజీ సర్పంచ్ గాడి పెల్లి శ్రావణ్ కుమార్ మాజీ ఎంపీటీసీ బుడిగే రేణుక పెంటయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్ ఉపసర్పంచ్ కలకుంట్ల కళ్యాణి రాజు వార్డు సభ్యులు వడ్లకొండ మధు కటకం ప్రశాంత్ భాస్కర్ స్వామి కలకుంట్ల భాస్కర్ బల్ల హరీష్ గువ్వల సిద్ధులు చల్లూరు చిన్న పోశయ్య తదితరులు పాల్గొన్నారు.



## అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ

**కోరుట్ల ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

పట్టణంలోని 7వ వార్డు అర్బన్ కాలనీ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ గూగులవత్ శ్రీకాంత్, గుద్దేటి రాజేందర్, పాఠశాల హెచ్ఎం రాహుల్ అంగన్వాడీ టీచర్ సుజాత పాల్గొని విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.విద్యార్థుల అవసరాలను గుర్తించి దుస్తులు అందించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. చిన్నారులకు అవసరమైన సహకారం అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నిజాంసాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి....

**నిజాంసాగర్, ఆగస్టు 20 (ప్రజా తీర్పు)**

కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ ప్రాజెక్ట్ ను బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి గురువారం సందర్శించారు. ప్రాజెక్ట్ 12 గేట్లను పరిశీలించిన ఆయన ప్రాజెక్ట్ అధికారులను అడిగి నీటి మట్టం, సామర్థ్యం వివరాలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో సమృద్ధిగా వర్షాలు పడలేవని అన్నారు. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్ట్ లో 12 టీఎంసీ ల నీటి నిలువలు ఉన్నాయన్నారు. ప్రాజెక్ట్ ఆయకట్టులో ఇప్పటికే వేసిన ఒక లక్ష 24 వేల ఎకరాల వరి సాగుకు అవసరమైన 4 టీఎంసీ ల నీటిని రైతులు కోరినప్పుడు విడతల వారిగా విడుదల చేస్తామని తెలిపారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని ఈ పంటలు చేతికి వచ్చే వరకు సాగు నీళ్లు అందించుటకు ప్రభుత్వం ప్రతిపాదనలు తయారుచేసిందని అన్నాడు. అంతేకాక సిద్ధాపూర్ రిజర్వాయర్ నిర్మాణంకు ముఖ్యమంత్రి నిధులు విడుదల చేశారని వారి సహకారానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అసమర్థుల పాలనలో... అధికారుల అలసత్వం

- మాజ్ మంత్రి, , బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి టి. జీవన్ రెడ్డి...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 20.**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో గురువారం మాజీ మంత్రి వర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి, జగిత్యాల జిల్లా పరిషత్ తొలి మాజీ ఛైర్పర్సన్ దావా వసంత సురేష్ తో కలిసి విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ 2008 లో జగిత్యాల పట్టణంలో ఇల్లు లేని నిరుపేదలకు 4000 ఇల్లు మంజూరు చేయగా,తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేవలం హైదరాబద్, సిద్దిపేట మినహా కేవలం జగిత్యాలలో 4000 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారు. అప్పటి మున్సిపల్ మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. 2023 ఎన్నికలకు ముందు 3500 మందికి డబుల్ బెడ్రూం ఇళ్ల పట్టాలు మంజూరు చేశారు. పట్టాలు పంపిణీ చేసి మూడేళ్లు గడుస్తున్నాయి.. జగిత్యాల మున్సిపల్ లో వార్డులు 48 నుండి 50 ఎన్నికలకు ముందు రెండు మున్సిపల్ వార్డులు పెంచారు. నూకపల్లి లోనే వార్డులు ఏర్పాటు చేయాలని తాను ఎమ్మెల్సీగా కలెక్టర్ మున్సిపల్ కార్యదర్శికి వినతి పత్రం సమర్పించాను అని జీవన్ రెడ్డి గుర్తు చేశారు. ఓటర్ ఎక్కడ నివాసం ఉంటే అక్కడ ఓటరు పేరు నమోదు చేయాలి.. రెండు ప్రాంతాల్లో ఓటు హక్కు ఉంటే ఓటరు అనుమతి తో ఒక చోట మాత్రమే ఓటు నమోదు చేసుకోవాలి. నూకపల్లి డబుల బెడ్రూం లో సుమారు 4000 మంది ఇళ్లలో సర్ ప్రక్రియలో ఒక్క ఓటు కూడా నమోదు కాలేదు. నివసితం ఉన్న ప్రాంతాన్ని పరిగణ లోకి తీసుకోకుండా ఎలక్షన్ కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా గత ఎన్నికల జాబితాను పరిగణలోకి తీసుకొని, జిల్లా యంత్రాంగం ఏం చేస్తుంది.. మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటు తోపాటు డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలి.నాలుగు వేల మంది కి ఒక్క రేషన్ దుకాణం లేదు. డబుల్ బెడ్రూం ఇళ్లలో నాలుగు వేల కుటుంబాలు నివసితం ఉంటున్నాయా లేవా..చెప్పాలి జిల్లా ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ సర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లు నివసితం ఉన్న చోట నమోదు చేయకపోవడం బీ ఎల్ ఓ ల నిర్లక్ష్యమా.. కలెక్టర్ నిర్లక్యమ.. ఎవరు బాధ్యత వహిస్తారో చెప్పాలి . లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లలో ఉండకపోవడనికి ఎవరు బాధ్యులు..అని నిలదీశారు.నూకపల్లి అర్బన్ హౌసింగ్ లో 2009 లో మంజూరు అయిన ఇళ్లల్లో 1625 ఇల్లు వివిధ దశల్లో నిలిచి పోయాయి.. డబుల్ బెడ్రూం ఇళ్ల లో మిగిలిన కేటాయింపు ఏవిదంగా చేయబోతున్నారు.. ఎల్ 2 లో ఎంతమంది లబ్ధి దారులు ఉన్నారు.. వీరికి ఏవిధముగా ఇళ్ళు కేటాయించబోతున్నారు ప్రకటించాలి. ఎవరికైనా ఇళ్ళు కావాలంటే ఎమ్మెల్యే దగ్గరికి పోవాలంటున్నారు..ఇళ్ళు మంజూరు అధికారం ఎమ్మెల్యే కు ఇచ్చారా..ఇస్తే ఇచ్చామని చెప్పాలి..లబ్ధిదారుల ఎంపిక కు ఎమ్మెల్యేకు అధికారం ఇస్తే ప్రకటించాలి..జగిత్యాలను ఎమ్మెల్యే కు లీజు అగ్రిమెంట్ ఇచ్చారా..అని ప్రశ్నించారు.

జగిత్యాల జిల్లా లో యంత్రాంగం పని చేస్తున్నదా... ఎల్ 2 లో అత్యంత పేదరికంలో ఉన్న వారిని గుర్తించి ఇళ్లు మంజూరు చేయాలి. జిల్లా కలెక్టర్ రాజ్యంగా బద్దంగా విధులు నిర్వహించాలి..

నూకపల్లి లో నివసితం ఉన్న వారి ఒక్క పేరు కూడా నమోదు కాలేదు.. నూకపల్లి లో ఒక్కరు



కూడా ఉండడం లేదా..చెప్పాలి..1200 ఓటర్లు మించితే అదనంగా బూత్ కూడా ఏర్పాటు చేయాలని ఎలక్షన్ కమిషన్ చెబుతుంది. ఎమ్మెల్సీ ఎల్ రమణ శాసన మండలిలో ప్రశ్న లేవనేతితే మంత్రి పర్యటిస్తామని హామీ ఇచ్చారనీ గుర్తు చేశారు. సర్ ప్రక్రియలో పదివేల మంది పౌరుల ఓటర్లు నివసితం ఉన్న చోట ఓటు నమోదు చేయకపోవడం పై ఎవరు బాధ్యత వహిస్తారు అని నీలదీశారు. నూకపల్లి లో నమోదు చేయకపోవడంతో రేషన్ కోసం గతంలో ఉన్న ప్రాంతానికి వెళ్లాల్సి వస్తుంది.. ఓటర్ నమోదు ప్రక్రియ చేయండి.. రవాణా వసతి, రేషన్ దుకాణం, పాఠశాల ఏర్పాటు చేయాలి. జగిత్యాల లో కెసిఆర్ 4000 డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేశారు.

భూ భారతి లో భూ బదలాయింపు కబ్జా కాలం చేర్చబడలేదు.. అధికారులు పట్టాదారుపాస్ పుస్తకం ప్రకారం రిజిస్టర్ చేయాల్సి ఉండగా ఎమ్మార్వోకు చట్టంలో లేని అధికారాలు ఎక్కడి నుండి వస్తాయి. కబ్జాలో ఉన్నారా లేదా.. అని పరిశీలించడం అవినీతికి ఆస్కారం కల్పిస్తున్నది. బీర్పూర్, రాయికల్ లో అధికారులు ఏసిబి కి పట్టుబడుతున్నారు. 22ఏ హైదరాబద్ కు మాత్రమే పరిమితం లేదు.. జగిత్యాల లో కూడా ఉన్నాయి రెవెన్యూ మంత్రి జగిత్యాల పర్యటన నేపథ్యంలో 22 ఏ, భూ భారతి లో ఎన్ని దరఖాస్తులు ఎన్ని పెండింగ్ ఉన్నాయి. అన్నింటికి ఫుల్ స్టాప్ పెట్టాలి.. సర్ ప్రక్రియలో భాగంగా నమోదు ప్రక్రియ పూర్తి చేయాలి. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఒక్కో ఇంటికి 5 లక్షలకు గాను 3,40,000 ఇచి చేతులు దులుపుకున్నారు. ఫైనల్ బిల్ వస్తాదా రాదా అని లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఆరు నెలలుగా బిల్లులు చెల్లించకుండా ఎందుకు జాప్యం చేస్తున్నారు..తక్షణమే బిల్లుల చెల్లింపు చేయాలి.. కొండ సుష్మిత, చిన్న రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ షో కాస్ నోటీసు లు జారీచేయడం పై విలేకరులు అడిగిన ప్రశ్నకు జీవన్ రెడ్డి స్పందించారు. వలసదారుల తో సమస్య ఉత్పన్నం అవుతుంది.. కొండా సుష్మితనూ రెచ్చగొట్టిన రేవంత్ రెడ్డి కి కేసు నోటీస్ కి ఇవ్వాలి.. 2034 వరకు రేవంత్ రెడ్డి నేను ముఖ్యమంత్రి అంటే మల్లికార్జున ఖర్గే పవర్ ఆఫ్ అటార్నీ రేవంత్ రెడ్డికి రాసి ఇచ్చారా... అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ విచ్చినానీకి ప్రధాన కారణమే రేవంత్ రెడ్డి.. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, కాంగ్రెస్ విచ్చిన్ననం చేస్తున్నదే రేవంత్ రెడ్డి.. క్రమశిక్షణ కమిటీ రేవంత్ రెడ్డి చెప్పు చేతుల్లో ఉన్నట్టు కనపడుతుంది.. కాంగ్రెస్ ను కనుమరుగు చేయడం కోసమే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరాడు . తెలంగాణ రాష్ట్రాన్ని రేవంత్ రెడ్డి కి రాసిచినం అంటే కాంగ్రెను మరిచిపోవాలి..షో కాస్ నోటీస్ ఇవ్వాల్సి వస్తే ముందుగా రేవంత్ రెడ్డి కి ఇవ్వాలి.. రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులను తెర లేపిందే రేవంత్ రెడ్డి అని. విమర్శించారు. రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీ ఉండదు.. రేవంత్ రెడ్డి ఉండనియడు.. జోస్యం చెప్పారు. సమావేశంలో వేంకటేశ్వర రావు, మున్నా, శీలం ప్రవీణ్ కుమార్, రమేష్ రావు, గాజుల రాజేందర్, దేవేందర్ నాయక్, కోరుకంటి రాము, తోట హరీష్, పుప్పాల అశోక్, దేవేందర్ నాయక్, సామల రాజశేఖర్, రాగుల ప్రదీప్, రజనీకాంత్, కళ్లేపల్లి దుర్గయ్య, వోళ్ళం మల్లేశం, పొట్టవతిని సతీష్, శీలం సురేందర్, చందా రాధ కిషన్, రఘువీర్ గౌడ్ , నేహాల్, ధర రమేష్ బాబు, శ్రీరాముల గంగాధర్, మల్లారెడ్డి, చెట్పల్లి సుధాకర్, మామిడిపల్లి మహిపాల్, నక్క జీవన్, కట్కూరి రాజేందర్,అభి,హరి,గంగారెడ్డి, తదితర నాయకులు పాల్గొన్నారు



## సంఘాలు సమాజ హితాన్నికోరాలి

- మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి టి. జీవన్ రెడ్డి

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగష్టు 20.**

చాంబర్ ఆఫ్ కామర్స్( వర్తక సంఘం)జగిత్యాల ఎన్నికలు బుధవారం నిర్వహించారు. అధ్యక్షులుగా కమటాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా కప్పల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఎలిమిల్ల చంద్రకాంత్, సహాయ కార్యదర్శిగా సామ సునీల్ కుమార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వారు ఈరోజు మాజీ మంత్రివర్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ... వర్తక సంఘం ఎన్నికలు జగిత్యాల పట్టణములోని పలు సంఘాలకు మార్గదర్శకంగా ఉంటాయని ఏకగ్రీవంగా ఎన్నికలు జరగడం సభ్యుల ఐకమత్యానికి సంఘ బలోపేతానికి సంఘ శ్రేయస్సుకు తార్కానంగా పేర్కొన్నారు. రెండవ పర్యాయం అధ్యక్షులుగా కమటాల శ్రీనివాస్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం వారి పారదర్శకతకు నిదర్శనంగా పేర్కొంటూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించడం జరిగింది.




## ప్రభుత్వ సాకేతిక విద్యను ప్రైవేటీకరణ చెయ్యొద్దు!

**(నారు కట్ల మధు ప్రజా తీర్పు రాజన్న సిరిసిల్ల జిల్లా ) ఆగస్టు 20**

ప్రభుత్వ సాకేతిక విద్యను ప్రైవేటీకరణ దిశగా తీసుకెళ్లి ప్రయ త్నం చేయవద్దని రాజన్న సిరిసిల్లలో పాలిటెక్నిక్ విద్యార్థు లు ఆందోళనకు దిగారు. శక్తి స్కీమ్ను రద్దు చేయడంతో పాటు జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురు వారం విద్యార్థులు భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల నుంచి జిల్లా కలెక్టరేట్ వరకు విద్యార్థులు భారీ ర్యాలీగా తరలి వచ్చారు. అనంతరం కలెక్టరేట్ గేటు ముందు బైఠాయించి తమ నిరసనను వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసు లు భారీగా మోహ రించి, కలెక్టరేట్ గేటు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు. కలెక్టరేట్లోకి చొచ్చు కెళ్లేందుకు విద్యార్థు లు ప్రయత్నించడం తో పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, విద్యార్థుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. బారికేడ్లను తోసు కుంటూ ముందుకు వెళ్లేందుకు విద్యార్థు లు ప్రయత్నించారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించి పాలిటె క్నిక్ విద్యను కాపాడా లని ఎస్ఎఫ్ఐ నాయ కులు డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గడ్డం నగేష్కు వినతి పత్రం అందజేశారు.



## కోరుట్లలో 12వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం

- క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం: ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

**కోరుట్ల ఆగస్టు 20 (ప్రజాతీర్పు)**

కోరుట్లలోని కాలేజ్ గ్రౌండ్‌లో 12వ తెలంగాణ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ (సౌత్ జోన్) పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. కోరుట్ల నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ పోటీలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదల పెరుగుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో అండర్-14, అండర్-16, అండర్-18, అండర్-20 విభాగాల్లో బాలబాలికలకు 60, 100, 200, 400, 600, 800, 1000 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, హై జంప్, షాట్‌పుట్ తదితర పోటీలు నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడా అధికారులు, కోచ్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ నిరసనల హింసపై ఉన్నత స్థాయి కమిటీ

గత నెలలో జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు చేపట్టిన నిరసనల సందర్భంగా జరిగిన హింస, పోలీసుల చర్యలపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఆర్ సుభాష్‌రెడ్డి నేతృత్వంలో ఉన్నతస్థాయి కమిటీ(హెచ్‌పీసీ)ని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. ఆందోళనకారులపై హింస, లైంగిక వేధింపులపై ఈ కమిటీ పరిశీలిస్తుంది. పోలీసుల బలప్రయోగం దామాషా నిష్పత్తిలో ఉందా లేదా అనే అంశాన్ని కూడా పరిగణిస్తుంది. ఈ కమిటీలో పంజాబ్, హర్యానా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రవి శంకర్ ఝా, ఢిల్లీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శాలీందర్ కౌర్, మాజీ సీబీఐ డైరెక్టర్ రిషి కుమార్ శుక్లా, మేఘాలయ మాజీ డీజీపీ ఎల్ఆర్ బిష్ణోయ్ సభ్యులుగా ఉన్నారు.



## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు...

**( గుండేటి రాజు ప్రజాతీర్పు జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ) ఆగస్టు 20.**

భారత దేశ మాజీ ప్రధాని భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా గురువారం జగిత్యాల రాజీవ్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ వాణి శ్రీనివాస్ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రాంచందర్ రావు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం గోలి శ్రీనివాస్ చైర్మెన్ గడ్డం నారాయణ రెడ్డి,బండ శంకర్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుమల రాజ్ కుమార్ పట్టణ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్త మోహన్ ,బాల ముకుందం జిల్లా యూత్ అధ్యక్షులు భీరం రాజేష్ భార్గవ్, డీసీసీ కార్యదర్శి పులి. నర్సయ్య, కాంగ్రెస్ సేవాదళ్ ముకేష్ ఖన్నా, డీసీసీ కార్యదర్శి కూసరి అనిల్, కన్వీనర్ చాంద్ పాషా,ఎఎ జిల్లా ఉపాధ్యక్షులు రవి,కౌన్సిలర్ లు కో ఆప్షన్ సభ్యులు మాజీ కౌన్సిలర్ లు నాయకులు.

## డీలిమిటేషన్‌తో నష్టం జరుగకూడదు

తమిళనాడులో గురువారం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ జోనల్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రులు లేవనెత్తిన కొన్ని కీలక అంశాల్లో నియోజకవర్గాల పునర్విభజన(డీలిమిటేషన్), దక్షిణ రాష్ట్రాల రాజకీయ ప్రాతినిధ్య పరిరక్షణ, నీట్ పరీక్ష, కావేరీ జలాల పంపిణీ, అధిక ఆర్థిక స్వయంప్రతిపత్తి ఉన్నాయి. దక్షిణాది పార్లమెంటరీ బలాన్ని పరిరక్షించేందుకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఒక అధికారిక తీర్మానాన్ని కోరగా, ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తర్వాత తమ ప్రాంత రాజకీయ వాణికి ఎలాంటి భంగం కలగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ నొక్కి చెప్పారు. నదీ జలాల నిర్వహణ, రవాణా, లాజిస్టిక్స్, తీర ప్రాంత భద్రత, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విపత్తు ప్రతిస్పందన వంటి అంశాలపై మరింత సహకారం కోసం ముఖ్యమంత్రులు ఈ సమావేశంలో కోరారు.

# యువతను దేశ నిర్మాణ శక్తిగా చూడాలి

- విద్య, ఉపాధి, సామాజిక భద్రతకు సమగ్ర విధానం తీసుకురావాలి
- భావశీడ్ల పెల్లి యుగంధర్ ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో చీఫ్ కరీంనగర్) ఆగస్టు 20**



యువత, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సమగ్ర యువజన విధానాన్ని అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ పిలుపునిచ్చారు. ఎఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పోలోజు రంజిత్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి భావండ్ల పెల్లి యుగంధర్. మాట్లాడుతూ దేశ జనాభాలో యువత శాతం అధికంగా ఉన్నప్పటికీ వారికి నాణ్యమైన విద్య, శాశ్వత ఉపాధి, అందుబాటు వైద్యం, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన వార్షిక క్యాలెండర్, పెండింగ్ నియామకాల పూర్తి, జిల్లాల వారీగా పరిశ్రమల ఏర్పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రైవేట్, కాంట్రాక్ట్, గిగ్ రంగాల్లో పనిచేస్తున్న యువతకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. యువత, విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం, ఫీజుల సమస్యలు, పరీక్షల నిర్వహణలో జాప్యం, పేపర్ లీకులు, నిరుద్యోగ పోటీ పరీక్షల కోసం ఖరీదైన కోచింగ్‌పై ఆధారపడాల్సిన పరిస్థితిని ప్రభుత్వం ముగించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, విద్యార్థి హాస్టళ్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను బలోపేతం చేయాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో వ్యవసాయం, నీటి వనరులు, పరిశ్రమలు, సేవారంగం ఆధారంగా స్థానిక ఉపాధిని విస్తరించి యువత హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితిని మార్చాలని కోరారు. యువతను ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తు చేసుకునే రాజకీయాలకు ముగింపు పలకాలన్నారు . యువత ప్రశ్నలకు సమాధానం చెప్పే పాలన కావాలని ,విద్య, ఉపాధి, సామాజిక న్యాయం హామీలు కాదని, అవి యువత హక్కులు అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను విజయవంతం చేయాలని, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ఆఫీస్ బేరర్ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోసుల సంతోస్ చారి, ఉపాధ్యక్షులు చంచల మురళి, సహాయ కార్యదర్శులు కాల్వ శ్రీనివాస్ యాదవ్, చెంచల రవి, కోశాధికారి పెనుమల్ల విజయభాస్కర్, జువ్వాజి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బంజారా బిడ్డకు నేషనల్ హ్యూమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు-2026

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజాతీర్పు) ఆగస్టు 20**



టేకులపల్లి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, టేకులపల్లి మండలం, పాతతండా (రామ్‌నగర్), రాంపురం గ్రామపంచాయతీ, ఉమ్మడి పెగళ్లపాడుకు చెందిన భూక్య సాయిప్రశాంత్ రాథోడ్ సామాజిక, యువజన సేవల్లో చేస్తున్న విశేష కృషికి గుర్తింపుగా నేషనల్ హ్యూమానిటేరియన్ ఎక్సలెన్స్ అవార్డు--2026 అందుకున్నారు. న్యూఢిల్లీలోని ద్వారకా రాడిసన్ బ్లూలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును ఆయనకు అందజేశారు. ఢిల్లీ మాజీ విద్యాశాఖ మంత్రి రాజ్‌కుమార్ ఆనంద్, ఢిల్లీ పోలీస్ మాజీ డిప్యూటీ కమిషనర్ లక్ష్మీ నారాయణ్ రావు చేతుల మీదుగా సాయిప్రశాంత్ రాథోడ్ ఈ అవార్డును స్వీకరించారు. సాయిప్రశాంత్ రాథోడ్ విద్యార్థులు, యువతకు కెరీర్ గైడెన్స్ అందిస్తూ, పోటీ పరీక్షలు, కంప్యూటర్ ఆధారిత పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరుచుకుని వాటిని సాధించేలా మార్గనిర్దేశం చేస్తున్నారు. అలాగే తన స్వగ్రామమైన పాతతండా (రామ్‌నగర్), రాంపురం, ఉమ్మడి పెగళ్లపాడులో విద్యార్థులు, యువతకు ఉపయోగపడేలా లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేయడం ఆయన సామాజిక సేవల్లో మరో ముఖ్యమైన కార్యక్రమం. గ్రామీణ విద్యార్థులకు పుస్తకాలు, చదువుకునేందుకు అనుకూలమైన వాతావరణం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. సమాజ సేవ, యువతకు మార్గనిర్దేశం, విద్యకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు గుర్తింపుగా లభించిన ఈ జాతీయ పురస్కారం సాయిప్రశాంత్ రాథోడ్‌కు మాత్రమే కాకుండా పాతతండా (రామ్‌నగర్), రాంపురం, ఉమ్మడి పెగళ్లపాడు, టేకులపల్లి మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు కూడా ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ఈ అవార్డుకు సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎస్ఈసీఎల్) స్పాన్సర్‌గా, కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ -- ఎ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎంటర్‌ప్రైజ్ అసోసియేట్ పార్ట్‌నర్‌గా, ఐ క్యాన్ ఫౌండేషన్ -- నర్చరింగ్ హ్యూమానిటీ ఆర్గనైజింగ్ పార్ట్‌నర్‌గా, హైప్‌ఎడ్జ్ మీడియా పార్ట్‌నర్‌గా సహకరించారు.



## గోల్యా తండాలో నిక్షయ్ శిబిర్

- క్షయ వ్యాధిపై ప్రజలకు అవగహన సదస్సు

**(పొనకంటి ఉపేందర్ రావు ప్రజా తీర్పు) ఆగస్టు 20**

టేకులపల్లి :గోల్యా తండా పంచాయతీలో గురువారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిక్షయ్ శిబిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామ ప్రజలకు క్షయ వ్యాధి (టీబీ) లక్షణాలు, నివారణ, చికిత్స, టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు వంటి లక్షణాలు ఉన్నవారు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే టీబీ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరంలో టీబీ అనుమానిత వ్యక్తులను గుర్తించి వారి నుంచి కఫం (తెమడ) నమూనాలను సేకరించి పరీక్షలకు పంపించారు. అదేవిధంగా అనుమానిత వ్యక్తులకు ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ, టీబీని సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, భారత్‌లో క్షయ వ్యాధిని అంతం చేయడానికి ప్రజలు టీబీపై అవగాహన పెంచుకుని ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు సహకరించాలని కోరారు. టీబీ లక్షణాలు ఉన్నవారు ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని, టీబీ నిర్ధారణ అయిన వారికి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. టీబీని గుర్తిద్దాం -- పరీక్షిద్దాం -- చికిత్స అందిద్దాం -- టీబీ రహిత భారత సమాజాన్ని నిర్మిద్దాం అనే సందేశంతో గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లకావత్ నాకా, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి బట్టు పున్నమయ్య, ఇల్లందు డివిజన్ క్షయ నివారణ అధికారి శంకర్, ఎక్స్‌రే టెక్నీషియన్ శ్రీనివాస్, పబ్లిక్ కమ్యూనిటీ మొబిలైజర్ కిరణ్, పంచాయతీ కార్యదర్శి పుష్ప రాజ్, వైద్య సిబ్బంది సులోచన, చంద్రకళ, అంగన్వాడీ టీచర్లు రాయల ఇందిర, పద్మ, అశ్విని, ఆశా కార్యకర్తలు మజహరి, అరుణ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల రద్దుపై జార్ఖండ్ హైకోర్టు స్టే

జార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(జేపీఎస్‌సీ) పరీక్షలను రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్ర హైకోర్టు గురువారం స్టే విధించింది. గురువారం జరిగిన విచారణలో 15 రోజుల్లోగా తన స్పందనను దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది. జేపీఎస్‌సీ,-జేఎస్ఎస్‌సీ నియామక పరీక్షల్లో అవినీతి, అక్రమాలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో జార్ఖండ్ ప్రభుత్వం ఈనెల 17న 22 నియామక పరీక్షలను రద్దు చేసింది. వీటిలో జేపీఎస్‌సీ 14వ సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష, జేఎస్ఎస్‌సీ-సీజీఎల్ పరీక్ష ఉన్నాయి. దర్యాప్తు బాధ్యతను సీఐడీకి అప్పగించింది.

## బొలేరో వాహనం ఢీకొని బైక్ ప్రయాణికుడు మృతి

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 20**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాల వద్ద గల పంచముఖి హనుమాన్ విగ్రహం సమీపంలో నిన్న రాత్రి జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో ఒకరు మరణించగా,మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. నిర్లక్ష్యంగా మరియు అతివేగంగా వచ్చిన బొలెరో వాహనం బైకును ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.

### ప్రమాద వివరాలు

పోలీసుల కథనం ప్రకారం.. రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి అయిన యడమనూరి కొమురయ్య పెద్ద కుమారుడు యడమనూరి సురేష్, సంవత్సరాలు (39) సింగరేణి సంస్థలో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. నిన్న రాత్రి (19.08.2026) సుమారు 10:30 గంటల సమయంలో తన స్నేహితుడైన గట్లే చిరంజీవి, తో కలిసి కన్నాల నుండి బెల్లంపల్లి వైపుగా పల్సర్ బైక్ పై రోడ్డు క్రాస్ చేసి బెల్లంపల్లి కి వస్తున్న క్రమంలో రేబ్బన నుండి హైదరాబాదు కు అతివేగంగా,అజాగ్రత్తగా వచ్చిన ఒక బొలెరో వాహనం (నెంబర్: ఖా 20 ం 1346) వీరి బైకును బలంగా ఢీకొట్టిందీ, ఈ ప్రమాద తీవ్రతకు బైక్ పై ఉన్న ఎడమనూరి సురేష్ తల, నడుము, మరియు కాళ్ళకు తీవ్ర రక్తగాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.బైక్ పై వెనుక కూర్చున్న అతని స్నేహితుడు గట్లే చిరంజీవి కి తల, చేతులు, కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు, బంధువులు వెంటనే క్షతగాత్రుడైన చిరంజీవి ని మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌లోని మెడికవర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన అక్కడ చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణమైన బొలెరో డ్రైవర్ ఘటన జరిగిన వెంటనే వాహనాన్ని వదిలిపెట్టి అక్కడి నుండి పరారయ్యాడు. కేసు నమోదు మృతుడి తండ్రి యడమనూరి కొమురయ్య ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు మేరకు బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. బొలెరో డ్రైవర్ వివరాలు తెలుసుకొనక అతని పేరు మోర్లే మహేందర్ రెబ్బెన మండలంగా పోలీసులు గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందని బెల్లంపల్లి వన్ టౌన్, ఎస్ హెచ్ ఓ శ్రీనివాసరావు తెలిపారు.

## అదుపుతప్పి కిందపడిన వ్యక్తికి 108 సిబ్బంది ఈ ఎం టి రవి, పైలట్ శ్రీను ప్రథమ చికిత్స

**నర్సంపేట టౌన్ ఆగస్టు 20 ప్రజా తీర్పు**



దుగ్గొండి మండలం గిర్నీబావి కాడ జాపర్‌పల్లి గ్రామానికి చెందిన ఎం. పోషాలు అదుపుతప్పి కిందపడటంతో తలకు తీవ్ర గాయమై రక్తస్రావం జరిగింది. దీంతో అక్కడున్న వారు వెంటనే 108కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే 108 సిబ్బంది ఈఎంటీ రవి, పైలెట్ శ్రీను సంఘటనా స్థలానికి చేరుకున్నారు. తీవ్ర రక్తస్రావంతో ఉన్న పోషాలుకు అక్కడికక్కడే ప్రథమ చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమయస్ఫూర్తితో స్పందించి సకాలంలో వైద్య సహాయం అందించిన 108 సిబ్బంది రవి, పైలెట్ శ్రీనును పోషాలు కుటుంబ సభ్యులు, వైద్యులు అభినందించారు.

# ఇసుక సరఫరా ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి





జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**(వి వెంకటేష్ ప్రజాతీర్పు మంచిర్యాల స్టాఫ్ రిపోర్టర్) ఆగస్టు 20**

ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని జైపూర్ లో గల వేలాల ఇసుక రీచ్ ని తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుకను పారదర్శకంగా, అధికారికంగా అందించేందుకు ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని, ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జాతీయ రహదారి 163 జి నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేయించుకోవాలి: వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్

**నర్సంపేట రూరల్, ఆగస్టు 20, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నర్సంపేట ఒకటవ సెంటర్‌లో భానో జీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం హెల్త్ అండ్ వెల్నెస్ కేంద్రంలో ఉచిత గర్భిణీ వైద్య పరీక్షల క్లినిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రవణ్ గారు మాట్లాడుతూ.. గర్భిణీస్త్రీలుఆరోగ్యకరమైన బిడ్డకు జన్మనివ్వడానికి క్రమంతప్పకుండాపోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రసవ సమయంలో తల్లి, బిడ్డల రక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే డెలివరీలుచేయించుకోవాలని అవగాహన కల్పించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని సౌకర్యాలుఅందుబాటులో ఉన్నాయని తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ సరోజన, ఏ ఎన్ ఏలు, ఆశా కార్యకర్తలు మరియు గర్భిణీలు పాల్గొన్నారు.



## గురుకుల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సమావేశం

**(మొక్క ఉపేందర్ ప్రజాతీర్పు ప్రతినిధి హైదరాబాద్) ఆగస్టు, 20:**

గురువారం మేడ్చల్ జిల్లా, మల్కాజ్గిరి జిహెచ్‌ఎంసి, ఘట్కేసర్ సర్కిల్ గురుకుల్ కళాశాలలో గురుకుల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శనివారం జరిగే గురుకుల్ కళాశాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభోత్సవం గురించి చర్చించి ముఖ్యమైన తీర్మానాలు చేయడం జరిగింది. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా టీజేఏసీ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన మారం లక్ష్మారెడ్డి ని అదేవిధంగా కొత్తగా వచ్చిన ఎండోమెంట్ కరస్పాండెంట్ తేజ కి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బండారి శ్రీనివాస్ గౌడ్, ఏనుగు సుదర్శన్ రెడ్డి జేఏసీ చైర్మన్ మారం లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్ రావు, దీకొండ రఘు, సహకార బ్యాంక్ డైరెక్టర్ రేసు లక్ష్మారెడ్డి, గురుకుల్ పరిరక్షణ సమితి సభ్యులు బచ్చు నగేష్ కుమా, కందకట్ల మాధవ రెడ్డి. భోగ అర్జసుదర్శన్ రెడ్డ సారా శ్రీనివాస్ గౌడ్ చిన్న. ఎం ఏ ఖలీల్, రవి శంకర్, నజీర్ లక్ష్మయ్య, ఎండోమెంట్ కరస్పాండెంట్ తేజ, ప్రిన్సిపాల్ నారాయణ తదితరులు.




## తెలంగాణ లో ప్రైవేట్ స్కూల్స్ బంద్ కు పిలుపు నిచ్చిన ట్రస్మా తెలంగాణ

**శ్రీనివాస్ నగర్, ఆగస్టు 20 ప్రజా తీర్పు**

ఈరోజు మధ్యాహ్నం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో నల్గొండ జిల్లాలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపా రెడ్డి హత్యకు నిరసనగా రేపటి బంద్ కు ఇంటర్నేషనల్, కార్పొరేట్, బడ్జెట్ స్కూల్స్ యాజమాన్యాలు, ఉపాధ్యాయులు, సిబ్బంది సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠినమైన చట్టాలను తీసుకువచ్చి ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను గారాబం చేస్తూ, సరిగ్గా పట్టించుకోకపోవడం వలన చెడు వ్యసనాలకు అలవాటు పడుతూ ఇటు తల్లిదండ్రులకు, గురువులకు, పెద్దలను గౌరవించకుండా సమాజంలో సంఘవిద్రశక్తులుగా మారటానికి పరోక్షంగా తల్లిదండ్రులు సహకరిస్తున్నారని, భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులను ఈ విధంగా అతి కిరాతకంగా చెడు వ్యసనాలకు లోనై హత్య చేయడం చాలా బాధాకరం. ఈ హత్యకు కారకులైన విద్యార్థులను కఠినంగా శిక్షిస్తూ మునుముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా తీవ్రమైన కఠినతరమైన చట్టాలను ప్రభుత్వం తీసుకురావాలని అలాగే విచ్చలవిడిగా మాదకద్రవ్యాల అమ్మకాలు కొనసాగకుండా ప్రభుత్వం కూడా కట్టడి చేయాలని ఈ సందర్భంగా కోరారు. రేపు తలపెట్టే బంద్ లో తెలంగాణలోని 33 జిల్లాలలోని ప్రతి పాఠశాల నిర్వాహకులు పాఠశాలను మూసివేసి పాఠశాలలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో ఉదయం 11:30 నుంచి 12 గంటల వరకు పరిసర ప్రాంతాలలోని కూడలిలో ర్యాలీ నిర్వహించి ఆ తదుపరి 12 గంటల నుంచి ఒంటిగంట వరకు జిల్లా హెడ్ క్వార్టర్ లోని కలెక్టర్ కార్యాలయం కు వచ్చి కలెక్టర్ గారికి మరియు విద్యాశాఖ అధికారికి మెమోరండం సమర్పించవలసిందిగా కోరడమైనది. ప్రభుత్వం ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉపాధ్యాయులను కాపాడేందుకు తక్షణమే రక్షణ చట్టం తీసుకురావాలని లేనిచో వివిధ రూపాలలో పాఠశాల బంద్ తో పాటు వివిధ రకాల నిరసనలతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శివరాత్రి యాదగిరి గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర సలహాదారులు సురభి రవీందర్రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు డేనియల్ రాజ్ షేక్ మదర్ మీడియా కన్వీనర్ డాక్టర్ బోసాని బాలరాజు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు మేడ్చల్ జిల్లా కోశాధికారి పరశురాం గౌడ్ ఘట్కేసర్ మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి కుత్బుల్లాపూర్ ప్రెసిడెంట్ జి తిరుపతిరెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు వివిధ మండలాల కార్యవర్గ సభ్యులు మరియు కరస్పాండెంట్ మిత్రులు పాల్గొన్నారు. డాక్టర్ శివరాత్రి యాదగిరి అధ్యక్షులు డాక్టర్ ఎన్ వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి ఎస్ జయసింహ గౌడ్ కోశాధికారి ట్రస్మా తెలంగాణ రాష్ట్రం



# డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు జర్నలిస్టు నాయకుల పరామర్శ

- పరామర్శించిన టి డబ్ల్యు జే ఎఫ్ నాయకులు ఈదుల కృష్ణ, జన్ను శ్రీనివాస్ జన్ను రవి

**నర్సంపేట టౌన్ ఆగస్టు 20 ప్రజా తీర్పు ప్రతినిధి**

బీసీ ఉద్యమ నాయకుడు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను నర్సంపేటలోని తన నివాసంలో జర్నలిస్టు నాయకులు టి డబ్ల్యు జే ఎఫ్ నర్సంపేట ఉపాధ్యక్షుడు మరియు వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఈదుల కృష్ణ, టి డబ్ల్యు జే ఎఫ్ వరంగల్ జిల్లా ఈసి మెంబర్ జన్ను శ్రీనివాస్, రిపోర్టర్ జన్ను రవి లు పరామర్శించారు. జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ బీసీ ఉద్యమ నాయకుడు నర్సంపేట నియోజకవర్గంలో బీసీల బలోపేతానికి అనునిత్యం బీసీ ల హక్కుల కోసం పోరాడే డ్యాగల శ్రీనివాస్ ఈ నెల 7న బెంగళూరులో జరిగిన అఖిల భారత జాతీయ 11వ బీసీ మహాసభల కార్యక్రమంలో భాగంగా ప్రమాదవశాత్తు కాలు జారి పడిపోవడంతో గాయాలు కాగా విషయం తెలుసుకుని నర్సంపేటలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న డ్యాగల శ్రీనివాస్ ను పరామర్శించడం జరిగిందని అన్నారు. శ్రీనివాస్ కోలుకుని ప్రజల మధ్యకు రావాలని అన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**(వెగ్గళం రాధాకిషన్ ప్రజాతీర్పు ఇల్లంతకుంట ) ఆగస్టు 20**

అనంతారం గ్రామంలోని రేషన్ షాప్ వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాచకట్ల సురేష్ మరియు స్థానిక సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్మార్ట్ రేషన్ కార్డుల ప్రాధాన్యతను వివరిస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు గోనెపల్లి లావణ్య వెంకటేశం , పంచాయతీ సెక్రటరీ మారుతి, జిపిఓ రాజు, మాజీ సర్పంచ్ చల్ల నారాయణ, వోల్లాల నరసయ్య, శ్రీను, బాబు, మద్ది ప్రసాద్, దోమకొండ కిరణ్ మహిళలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు పెన్నిధి గా మారిన డాక్టర్. రామచంద్రునాయక్...

- మోటపోతుల రమేష్ వైద్య చికిత్సకు రూ.2 లక్షల ఎల్ఓసీ అందజేత...

**కురవి ఆగస్టు 20:(ప్రజా తీర్పు విలేఖరి)**



మహబూబాబాద్ జిల్లా కురవి మండలానికి చెందిన మోటపోతుల రమేష్ వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ. 2 లక్షల విలువైన ఎల్ఓసీని హైదరాబాద్ పంజాగుట్టలోని నిమ్స్ ఆసుపత్రి అధికారులకు అందజేశారు. స్థానిక డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్,డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు డోర్నకల్ నియోజకవర్గ సోషల్ మీడియా కో- ఆర్డినేటర్ కొర్ని అనిల్ నిమ్స్ ఆసుపత్రి అధికారులకు ఎల్ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్,కాంగ్రెస్ నాయకులు అంగడి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు. మోటపోతుల రమేష్ కు నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించేందుకు ఈ ఎల్ఓసీ ఎంతో ఉపయోగపడనుంది. అందుకు మోటపోతుల రమేష్ కుటుంబ సభ్యులు డోర్నకల్ ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ డాక్టర్. రామచంద్రు నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# యాదవ సంఘం అభివృద్ధికి కృషి చేస్తాం

**కొత్తగూడెం, ఆగస్టు 20 (ప్రజా తీర్పు)**

అఖిల భారత యాదవ మహాసభ కొత్తగూడెం పట్టణ కమిటీని నూతనంగా ఏర్పాటు చేశారు. నూతన కమిటీ సభ్యులు యాదవ సంఘం అభివృద్ధికి, సమాజ సంక్షేమానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అధ్యక్షులుగా చిలక రవికుమార్ యాదవ్, ఉపాధ్యక్షులుగా అనడగాని ప్రకాష్ యాదవ్, బొబ్బల వెంకటేశ్వర్లు యాదవ్, ప్రధాన కార్యదర్శులుగా రేఖా రాజశేఖర్ యాదవ్, కసరబోయిన రమేష్ యాదవ్, కోశాధికారిగా బుద్ధి మధు యాదవ్, సహాయ కోశాధికారిగా జక్కుల విజయ్ కుమార్ యాదవ్ బాధ్యతలు చేపట్టారు. సలహాదారులుగా ముద్దెతుల వేణుగోపాల్ యాదవ్, కంచెం నాగయ్య యాదవ్, కసరబోయిన అయిలయ్య యాదవ్, సందెబోయిన శ్రీనివాస్ యాదవ్‌లను, కార్యవర్గ సభ్యులుగా సూరం అయిలయ్య యాదవ్, ఉడత శివకుమార్ యాదవ్, జక్కుల గట్టయ్య యాదవ్, బచ్చలకూర రఘు యాదవ్‌లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ యాదవ సమాజంలో ఐక్యతను పెంపొందించడంతో పాటు విద్య, ఉపాధి, ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. యాదవుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. యువత, విద్యార్థులను ప్రోత్సహిస్తూ సమాజంలోని ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తామని పేర్కొన్నారు. యాదవ సంఘం అభివృద్ధి, సంక్షేమం కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.

# తన ఇంటి పిల్లల్లాగా చూసుకుంటున్న అంగన్వాడి టీచర్

- దిబ్బగూడెం బడిని దేవాలయంగా మార్చిన మమత

**అశ్వారావుపేట, ఆగస్టు 20, ( ప్రజా తీర్పు ):**




మండలంలోని మల్లాయిగూడెం పంచాయతీలో గల దిబ్బగూడెం ఉపాధ్యాయురాలు అంటే కేవలం పాఠాలు చెప్పేవారు కాదు.. తల్లి మమతను పంచే దేవత అని నిరూపిస్తోంది దిబ్బగూడెం అంగన్వాడి టీచర్ సంఘం శారదా. ఆమెకు అంగన్వాడి అంటే ఉద్యోగం కాదు, ఒక దేవాలయం. అక్కడికి వచ్చే ప్రతి చిన్నారిని తన ఇంటి పిల్లల్లాగా ప్రేమగా చూసుకుంటుంది. పిల్లలు బురదలో జారిపడకుండా ఉండాలని తన సొంత డబ్బుతో అంగన్వాడి ఆవరణలో మట్టి తోలించింది. పైకప్పు స్లాబ్ నుంచి నీళ్లు కారుతుంటే వర్షంలో తడుస్తారని ఫ్లోరింగ్ కూడా చేపించింది. పిల్లలు దాహంతో అల్లాడుతున్నారని తెలిసి, ఎవరి సహాయం కోసం ఎదురు చూడకుండా తాగునీటి పైప్ లైన్ ఏర్పాటు చేయించింది. ఈరోజు ఆమె అంగన్వాడిలో అడుగుపెడితే ఇల్లులా ప్రశాంతంగా, పరిశుభ్రంగా ఉంటుంది. గోడలకు రంగులు, ఆవరణలో పచ్చదనం.. చిన్నారుల నవ్వులతో ఆ బడి కళకళలాడుతోంది. జీతం కోసం కాకుండా బాధ్యతగా, ప్రేమతో చేస్తున్న ఆమె పనిని చూసి గ్రామస్తులు మా పిల్లలకు రెండో తల్లి దొరికింది అని కళ్లనీళ్లతో అంటున్నారు. అంగన్వాడి టీచర్ అంటే కేవలం అక్షరాలు నేర్పేవారు కాదు, జీవితానికి పునాది వేసేవారు అని దిబ్బగూడెం గ్రామం మొత్తం గర్వంగా చెప్పుకుంటోంది. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం రాకపోయినా, తన శక్తి మేరకు పిల్లలకు మంచి వాతావరణం కల్పించిన ఆమె త్యాగాన్ని గ్రామస్తులందరూ అభినందిస్తున్నారు. ఇలాంటి టీచర్లు ఉన్నంతకాలం ప్రభుత్వ బడులకు వెలుగు ఉంటుందని, పేద పిల్లల భవిష్యత్తు బంగారు బాట పడుతుందని ప్రతి ఒక్కరూ నమ్ముతున్నారు.



# ఆత్మీయ పలకరింపు.. తిరుమలకుంటలో తాటి వెంకటేశ్వర్లు

- జర్నలిస్ట్ ఇంట విందు.. కోదండ రామాలయానికి అండ

**అశ్వారావుపేట, ఆగస్ట్ 20(ప్రజా తీర్పు )**

బంధాలకు విలువిచ్చే నేతగా, ప్రజా నాయకుడిగా పేరున్న బీఆర్ఎస్ రాష్ట్ర నేత, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గురువారం తిరుమలకుంట గ్రామంలో అడుగుపెట్టారు. జర్నలిస్ట్ గడ్డం సతీష్ స్వగృహానికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా గడిపారు. గడ్డం పుల్లారావు, లక్ష్మీకాంతం దంపతులు ఘన స్వాగతం పలకగా, కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి ఇంటి పెద్దలా కుటుంబ కష్టసుఖాలు అడిగి తెలుసుకుంటూ, చిన్నారులతో సరదాగా ముచ్చటించారు. నాయకుడి ఆకస్మిక రాకతో ఇంటిల్లిపాది ఆనందంలో మునిగిపోయారు. సంస్కారానికి, మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఈ కలయిక అందరినీ ఆకట్టుకుంది. తర్వాత తోగ్గూడెం గ్రామానికి చేరుకున్న తాటి వెంకటేశ్వర్లు అక్కడ నిర్మాణంలో ఉన్న శ్రీ కోదండ రామాలయ కమిటీ సభ్యుల విన్నపాన్ని స్వీకరించారు. ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం కోరగా, భక్తి భావంతో వెంటనే సానుకూలంగా స్పందించారు. ధార్మిక కార్యక్రమాలకు నా వంతు తోడ్పాటు ఎప్పుడూ ఉంటుంది అంటూ భరోసా ఇచ్చారు. ఆయన హామీతో గ్రామస్తుల్లో కొత్త ఉత్సాహం నిండింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్నబాబు, మాజీ సర్పంచ్ రాజేష్ తో పాటు సున్నం రామలక్ష్మయ్య, పానుగంటి లక్ష్మణ్‌రావు, మాడి ముత్యాలరావు, కొనకళ్ల శ్రీనివాస్ సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకుడి చనువు, చిరునవ్వు వెనుక ఉన్న ఆప్యాయతను చూసి గ్రామస్తులు పొంగిపోయారు. ప్రజలకు దగ్గరగా ఉండే నాయకత్వమంటే ఇదేనని అందరూ ముచ్చటించుకున్నారు.

# గౌస్ డాక్టర్ అంటే .. వైద్యంతో పాటు సమాజసేవే లక్ష్యం

**అశ్వారావుపేట,ఆగస్ట్ 20 (ప్రజా తీర్పు )**



ఏళ్ల తరబడి అశ్వారావుపేట ప్రజల ఆరోగ్యానికి అండగా నిలిచిన సీనియర్ ప్రైవేట్ వైద్యుడు మహమ్మద్ గౌస్. మండల వ్యాప్తంగా మన ఇంటి డాక్టర్ గా అందరికీ సుపరిచితం. పేద, ధనిక అనే తేడా లేకుండా అర్ధరాత్రి అయినా రోగిని పరామర్శించి వైద్యం అందించే గుణం ఆయన సొంతం. రెండు దశాబ్దాలుగా ఆయన అందించిన సేవలను చూసి ప్రజలు గౌరవంగా చూస్తారు. వైద్య వృత్తిలో నిబద్ధత, నైతికతకు ఆయన ఒక నిదర్శనంగా నిలిచారు. వైద్యుడిగానే కాకుండా కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా కూడా గౌస్ డాక్టర్ కు మంచి పేరుంది. పదవుల కోసం కాకుండా పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఆయన నిబద్ధతను, సేవా తత్పరతను గుర్తించిన పార్టీ పెద్దలు అశ్వారావుపేట మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యులుగా నియమించారు. వైద్యుడి చేతిలో స్టెతస్కోప్ తో పాటు ఇప్పుడు పాలనా బాధ్యతలు కూడా చేరడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట మండలంలో గౌస్ డాక్టర్ అంటే తెలియని వారు ఉండరు. ఆయన చిరునవ్వుతో పలకరించడం, రోగుల బాధను తన బాధగా భావించడం ఆయన ప్రత్యేకత. వైద్యంతో పాటు సామాజిక బాధ్యతను కూడా మోస్తున్న గౌస్ డాక్టర్ నియామకం యువతకు, వైద్య వృత్తిలో ఉన్న వారికి ఒక స్ఫూర్తి. రాబోయే రోజుల్లో మున్సిపాలిటీ అభివృద్ధిలో, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన పాత్ర మరింత కీలకంగా ఉంటుందని ప్రజలు ఆశిస్తున్నారు.

# చేగుంట నుండి మెదక్ వెళ్లే రహదారి బంద్ రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభం

- రహదారి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలి
- జిల్లా రెవెన్యూ అధికారి ---అంబదాస్ రాజేశ్వర్

**(వంజరపు) ఎల్లం ప్రజాతీర్పు ప్రతినిధి మాసాయిపేట్ ) ఆగస్టు 20**



మెదక్ జిల్లా చేగుంట (గాంధీ చౌక్) నుండి మెదక్ వెళ్ళు రోడ్డు నకు గల రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు 23.08.2026 అర్ధరాత్రి 12.00 గంటల నుండి ప్రారంభమగుననీ, ఈ కారణంగా చేగుంట నుండి మెదక్ (రాజ చీ.228) వద్ద రహదారి రాకపోకలను నిర్మాణ పనులు పూర్తి అయ్యే వరకు తాత్కాలికముగా నిలిపివేయడం జరుగుతుంది. కావున వాహనదారులు ఈ దిగువ చూపబడిన ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోవాలని సూచించనైనది. ప్రత్యామ్నాయ మార్గాలు : ద్వి మరియు త్రి చక్ర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము : గేటు వద్ద ఉన్న జజ రోడ్ నుండి పాత నేషనల్ హైవే చేగుంట పట్టణ సరిహద్దు అనగా ప్రస్థత =ఖదీ నుండి బస్సు స్టాప్ ఎదురుగా గల వెంచర్ మీదుగా వెళ్ళవలెను. 2. కార్లు, బస్సులు, డి.సి. యం. వ్యాన్లు మరియు ఇతర వాహనములు వినియోగించుకోవలసిన మార్గము : నార్సింగి నుండి శంకరంపేట (ఆర్) (వయ మిర్జాపల్లి) డబుల్ రోడ్డు మార్గము ద్వారా వెళ్ళుటకు గాను సూచించనైనది. 3. ట్రాక్కులు మరియు భారీ వాహనములు వినియోగించుకోవలసిన మార్గము : రామాయంపేట నుండి లేదా నర్సాపూర్ మార్గము నుండి వెళ్ళవలెను. 4. కార్లు, బస్సులు మరియు డి.సి.యం. వ్యాన్లు ఇతర వాహనములు ఇతర మార్గాలను గలను ద్వారా కూడా వినియోగించుకోగలరు :-ఖ) మాసాయిపేట నుండి మెదక్ ప్రయాణించే వాహనములు శంకరంపేట(ఆర్) వయా ధర్పల్లి రోడ్ నుండి వెళ్ళుటకు సూచించనయినది. ఎ) తూప్రాన్ నుండి మెదక్ ప్రయాణించే వాహనములు వెల్దుర్తి - ఉప్పులింగాపూర్ - గవ్వలపల్లి ద్వారా వెళ్ళుటకు సూచించనయినది. కావున జిల్లా ప్రజలు ఇట్టి ప్రత్యామ్నయ మార్గాలను వినియోగించుకోగలరు. పోలీసుల సూచనలను పాటించాలని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

# చిగురుమామిడిలో ఉచిత వైద్య శిబిరం

**హుస్నాబాద్ ఆగస్టు 20 రవీందర్ ప్రజా తీర్పు**



చిగురుమామిడి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరం గ్రామ సర్పంచ్ ఆకవరం భవానీ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ శిబిరానికి వచ్చిన గ్రామ ప్రజలకు రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇచ్చారు. ఈ శిబిరంలో ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. అలాగే ఎక్కువ సంఖ్యలో ప్రజలు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ.... ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించడం వల్ల గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకొని ఉపయోగించుకోవాలన్నారు. అలాగే ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు మెడికల్ డాక్టర్లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ శిబిరంలో ఉప సర్పంచ్ విజయలక్ష్మి రాజు, మెడికల్ ఆఫీసర్ ప్రసిల్లా, డాక్టర్ సందీప్, డాక్టర్ సంతోష్, డాక్టర్ విశాల, డాక్టర్ మంజుల, డాక్టర్ గిరిజ, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, సూపర్వైజర్ పద్మ, ఏఎన్ఎం లక్ష్మి, రజిత, ఆశ కార్యకర్తలు, వార్డు సభ్యులు చెరుకు సమ్మయ్య మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విగ్రహం తొలగింపుపై రాజకీయ రగడ.. అధికారుల చర్యకు ఎమ్మెల్యేను బాధ్యుడిని చేయడం సరికాదు

**నర్సంపేట టౌన్ ఆగస్టు 20 ప్రజా తీర్పు ప్రతినిధి**



అసైన్డ్ ల్యాండ్‌లో అనుమతులు లేకుండా విగ్రహం ఏర్పాటు సరికాదు. అధికారుల చర్యకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని బాధ్యుడిని చేయడం తగదు శవ రాజకీయాలు మానుకోవాలి.. అనుమతులు తీసుకుంటే విగ్రహం ఏర్పాటు చేయిస్తాం: టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్. నర్సంపేట: గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ.. దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు వ్యవహారంలో బీఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు. అసైన్డ్ ల్యాండ్‌లో సంబంధిత అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా విగ్రహం ఏర్పాటు చేయడం నిబంధనలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. పోలీసులు అధికారులు పలుమార్లు సూచించినప్పటికీ పట్టించుకోకుండా విగ్రహం ఏర్పాటు చేయడంతో, నిబంధనల ప్రకారం అధికారులు చర్యలు తీసుకున్నారని తెలిపారు. "అసైన్డ్ ల్యాండ్‌లో అనుమతులు లేకుండా విగ్రహం పెడితే అధికారులు తొలగించడం వారి విధి. అలాంటి అధికారుల చర్యను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కూల్చివేశారని చెప్పడం పూర్తిగా సరికాదు. అధికారుల చర్యకు ఎమ్మెల్యేను బాధ్యుడిని చేసి రాజకీయ లబ్ధి పొందాలని చూడొద్దు" అని రామానంద్ అన్నారు. దివంగత పెద్ది సుదర్శన్‌రెడ్డిపై తమకు ఎలాంటి వ్యక్తిగత వ్యతిరేకత లేదని, ఆయనకు గౌరవం ఇవ్వడానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. అయితే విగ్రహం ఏర్పాటు చేయాలంటే నిబంధనల ప్రకారం ముందుగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. "మీకు అనుమతులు తీసుకుని విగ్రహం ఏర్పాటు చేయడం చేతకాకపోతే.. మేమే అధికారులతో మాట్లాడి అనుమతులు తీసుకొని విగ్రహం ఏర్పాటు చేయిస్తాం. పెద్ది సుదర్శన్‌రెడ్డి పేరును అడ్డుపెట్టుకుని శవ రాజకీయాలు చేయొద్దు" అని పెండెం రామానంద్ ఘాటుగా హెచ్చరించారు. ప్రజలను రెచ్చగొట్టే రాజకీయాలు చేయకుండా, నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. దివంగత నాయకుడికి నిజమైన గౌరవం ఇవ్వాలంటే రాజకీయ వివాదాలకు దూరంగా ఉండి చట్టబద్ధంగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమం లో భాగంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు పంబి వంశీ తో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..

- జగిత్యాల జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటన విజయవంతం చేయండి..
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

**( కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 20**



కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి ప్రజల ప్రభుత్వం అని వారికి అండగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా నూకపల్లిలోని డబుల్ బెడ్రూం ఇళ్లను మంత్రి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, రాష్ట్ర వెలమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నరసింగారావు లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి ఆడ్లూరి మాట్లాడుతూ జగిత్యాల జిల్లా నూక పల్లిలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మౌలిక సదుపాయాలు లేక పేదలు పడుతున్న ఇబ్బందులను గమనించి జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మౌలిక వసతుల కల్పనకు ప్రతిపాదన పంపించారని మంత్రి తెలిపారు. ఎమ్మెల్యే గారి సిఫారసు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 62 కోట్లు కేటాయించిందని మంత్రి వివరించారు. నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ పిల్లలు పేద మధ్యతరగతి వారు ఉండటంతో వారికి సౌకర్యాలు కల్పించడానికి నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎక్కడ వెనకడుగు వేయడం లేదని మంత్రి తెలిపారు.

### మంత్రి పర్యటనను విజయవంతం చేయండి..

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం జగిత్యాల జిల్లాలో పర్యటించనున్నట్లు మంత్రి అడ్లూరి తెలిపారు. నిజామాబాద్ జిల్లా పర్యటన ముగించుకొని మధ్యాహ్నం 12 గంటలకు జగిత్యాల జిల్లాకు చేరుకొని ధరూర్ క్యాంప్ వద్ద జగిత్యాల జిల్లా లో నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి మండలాల తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల భవనాలకు మంత్రి శంకుస్థాపన చేయనున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. అనంతరం మధ్యాహ్నం ఒంటిగంటకు నూక పల్లి డబుల్ బెడ్ రూమ్ పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడతారని మంత్రి వివరించారు. అనంతరం జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. సాయంత్రం 4:30 గంటలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు మంత్రి వివరించారు. మంత్రి పర్యటన సందర్భంగా సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లు సమన్వయంతో చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ కు మంత్రి సూచించారు.



## రూ.47.50 లక్షలతో పాఠశాల ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపన

- ఖాజిపల్లిలో రూ.13 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభం
- కెమ్ టెక్ పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు

**పటాన్ చేరు, ఆగస్టు 20 ప్రజాతీర్పు ప్రతినిధి**

విద్యా మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజల భద్రతకు పెద్దపీట వేస్తున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని మంత్రికుంట, చెట్లపోతారం ప్రాంతాల్లో రూ.47.50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పాఠశాల ప్రహరీ గోడ, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు గురువారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడంతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం ఖాజిపల్లి గ్రామంలో రూ.13 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఎమ్మెల్యే ప్రారంభించారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా ప్రజల భద్రత మరింత మెరుగుపడటంతో పాటు నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచేందుకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి పనులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు అవసరమైన నిధులను కేటాయించిన కెమ్ టెక్ పరిశ్రమ యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పరిశ్రమలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా స్థానిక ప్రాంతాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వంతో పాటు పరిశ్రమల సహకారంతో ప్రజలకు మరింత మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్సింహ, ప్రకాష్ చారి, సురేందర్ గౌడ్, వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## అధునాతన సాంకేతికతపై గీతం అధ్యాపకులకు శిక్షణ

- మ్యాట్ ల్యాబ్ ను ఉపయోగించి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ పై కార్యశాల

**పటాన్ చేరు, ఆగస్టు 20 ప్రజాతీర్పు ప్రతినిధి**

వేగంగా మారుతున్న సాంకేతికతను అందిపుచ్చుకుని, బోధన-శిక్షణా నైపుణ్యాలను మెరుగుపరచుకునేందుకు గాను హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ అధ్యాపకులకు మ్యాట్ ల్యాబ్ ను ఉపయోగించి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ పై మూడు రోజుల ప్రత్యేక కార్యశాలను ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించారు. ఈ వర్క్ షాపును ఆర్కాన్స్ ఇన్, మ్యాథ్ వర్క్స్ ల సంయుక్త సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ (జీఎస్సీఈ)లోని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈఈసీఈ) విభాగం నిర్వహించింది ఈ కార్యశాలను, మ్యాట్ ల్యాబ్ ఆధారిత మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), డీప్ లెర్నింగ్ (డీఎల్)లో అధ్యాపకులకు ఆచరణాత్మక అనుభవాన్ని అందించడానికి రూపొందించారు. ముఖ్యంగా, గణన భావనలను సమకాలీన ఇంజనీరింగ్, పరిశోధన సమస్యలకు పరిష్కారాలుగా మార్చడంపై దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక భావనలను ఆచరణాత్మక అమలుతో కలిపి, డేటా-ఆధారిత పద్ధతులను విభిన్న సాంకేతిక రంగాలలో ఎలా అన్వయించవచ్చో అన్వేషించడానికి గీతం అధ్యాపకులకు వీలు కల్పించారు మ్యాథ్ వర్క్స్ కు చెందిన సీనియర్ ట్రైనింగ్ ఇంజనీర్ డాక్టర్ శుభోబ్రత భట్టాచార్య ఈ కార్యశాలలో ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారు. ప్రత్యేక సాంకేతిక కార్యక్రమాలు, ముఖాముఖి ద్వారా, ఆయన ఇందులో పాల్గొన్న వారికి కీలకమైన మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ భావనలను, అలాగే మ్యాట్ ల్యాబ్ టూల్స్, ఫ్రేమ్ వర్కులను ఉపయోగించి వాటి అమలును పరిచయం చేశారు. ఈ సెషన్లు సమకాలీన గణన విధానాలు, ఇంజనీరింగ్, పరిశోధన, సమస్య-పరిష్కారంలో వాటి వినియోగంపై విలువైన అంతర్దృష్టులను అందించాయి వివిధ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన అధ్యాపక బృందం ఈ కార్యశాలలో చురుకుగా పాల్గొని, మ్యాట్ ల్యాబ్, ఫ్రేమ్ వర్కులను ఉపయోగించి మెషిన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ భావనల అభివృద్ధి, అమలు చేయడంలో ఆచరణాత్మక అనుభవాన్ని పొందారు. ముఖాముఖితో ఆచరణాత్మకంగా సాగిన ఈ శిక్షణలో పాల్గొన్నవారికి అంతర్లీన భావనలు, వాటి ఆచరణాత్మక అనువర్తనాలు.. రెండింటిపై అవగాహనను పటిష్టం చేసుకోవడానికి సహాయపడ్డాయి. ఈ కార్యక్రమం యొక్క ముఖాముఖి స్వభావం, పరిశ్రమకు సంబంధించిన టూల్స్, వర్క్ ఫ్లోలను అన్వేషించే అవకాశాన్ని కూడా కల్పించింది. తద్వారా, ఈ సాంకేతికతలను బోధన, పరిశోధన, ఇంజనీరింగ్ అనువర్తనాలకు వర్తింపజేయడంలో ఇందులో పాల్గొన్న వారి విశ్వాసాన్ని పెంచింది ఈ కార్యశాలను జీఎస్సీఈ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎం. ప్రశాంత రెడ్డి మార్గదర్శకత్వంలో నిర్వహించారు. డాక్టర్ మాధవి తాతినేని, డాక్టర్ ఎం. మరియదాసు ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచి, విజయవంతంగా నిర్వహించేలా చూశారు.

## కృష్ణా జలాలతో హుజూర్నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

- రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

**(అనంతుల శ్రీనివాస్ గౌడ్, ప్రజా తీర్పు సూర్యాపేట జిల్లా ప్రతినిధి) ఆగస్టు 20**



చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద 1648 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకు నీరు అందించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను గురువారం రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మంత్రి అండర్ గ్రౌండ్ నందు పంపు హౌస్ పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ కృష్ణా నది మీద నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు 1,648 కోట్లు కాగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ 16 మెగా వాట్ల 4 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయడం ద్వారా మట్టంపల్లి మండలంలో 9 గ్రామాలలో 20,466 ఎకరాలకు, మేళ్లచెరువు మండలంలో 5 గ్రామాలలో 15,829 ఎకరాలకు, చింతలపాలెం మండలంలో 9 గ్రామాలలో 16705 ఎకరాలకు మొత్తం 53000 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని దీని ద్వారా 5,080 ఎస్ టి , 3540 ఎస్ సి, 8470 బి సి, 2205 ఓ సి కుటుంబాలు మొత్తంగా 19,295 కుటుంబాలు లబ్ధి పొందుతాయని దీని కొరకు 191 ఎకరాల రైతుల భూములను కొనుగోలు చేసి వారికి నష్టపరిహారంగా 60 కోట్లు చెల్లించడం జరిగినదని నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో పులిచింతల ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌ను వినియోగించుకుని ఈ ప్రాంతంలోని గ్రామాలను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ నాటికీ ప్రాజెక్టు రూఫ్ టాప్ లెవెల్, పంప్ హౌస్ పనులు పూర్తి అవుతాయని వీలైనంత తొందరగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని మంత్రి గుత్తేదారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఇరిగేషన్ సీఈ నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, , అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దేశ భవితకు పునాది వేసిన నేత రాజీవ్ గాంధీ..

- ప్రపంచం గర్వించే విధంగా భారతదేశాన్ని నడిపించిన నాయకులు..
- దేశ ప్రజల కోసం ప్రాణ త్యాగాలు చేసిన కుటుంబం..
- రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి

**(కుమారస్వామి ప్రజా తీర్పు జగిత్యాల రూరల్) ఆగస్టు 20**

నేడు ప్రపంచ దేశాలతో పోటీపడి ప్రపంచం గర్వించే విధంగా భారతదేశం ఎదగడానికి కారణం దివంగత నేత, మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్మపురి పట్టణంలోని నంది చౌరస్తాలో నిర్వహించిన జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో భారత దేశానికి కంప్యూటర్లను పరిచయం చేశారని అన్నారు. వారి స్ఫూర్తితో మొదలైన కంప్యూటర్ ఈరోజు సాఫ్ట్ వేర్ రంగంలో భారతదేశానికి ప్రపంచ స్థాయి గుర్తింపు వచ్చిందని అన్నారు. లక్షలాదిమంది నైపుణ్యం పెంచుకొని ప్రపంచ దేశాల్లో సాఫ్ట్ వేర్ రంగాల్లో స్థిరపడ్డారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును నిర్ణయించే యువతకు ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఓటు హక్కు వయసు 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి భారతదేశ ప్రజాస్వామ్యంలో యువతను భాగస్వాములను చేశారని అన్నారు. దేశ ఐక్యత కోసం రాజీవ్ గాంధీ గారు అనేక కార్యక్రమాలు నిర్వహించి ముందుకు సాగారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. దేశ ప్రజల కోసం ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ వంటి మహనీయులు ప్రాణ త్యాగాలు చేశారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. నేటి యువత రాజీవ్ గాంధీని స్ఫూర్తిగా తీసుకొని దేశ ఐక్యతకు సమగ్రతకు పాటుపడాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంఘనపట్ల దినేష్ తో పాటు ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు వేముల రాజు, సౌళ్ల భీమన్న తదితరులు పాల్గొన్నారు.



## నర్సంపేటతెలంగాణ డయాగ్నోస్టిక్స్ సెంటర్లో రోగుల రచ్చ రచ్చ

- తెలంగాణ సెంటర్‌లో నిలిచిపోయిన పరీక్షలు
- 18 రోజులుగా రోగుల నరకయాతన
- డి ఎం హెచ్ ఓ సార్ జర దేకో

**నర్సంపేట రూరల్,ఆగస్టు 20, ప్రజా తీర్పు ప్రతినిధి:**

నర్సంపేట స్థానిక తెలంగాణ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో తీవ్ర నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. గత 18 రోజులుగా రక్త, మూత్ర పరీక్షలతో పాటు ఎక్స్‌రే రిపోర్టులు అందక రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోజులు గడుస్తున్నా ల్యాబ్ రిపోర్టులు ఇవ్వకుండా సిబ్బంది తమను తిప్పుకుంటున్నారని, వ్యాధి నిర్ధారణ కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ?ఈ సమస్యపై 'డాక్టర్ లలితను వివరణ కోరగా, ఆమె బాధ్యతారాహిత్యంగా సమాధానమిచ్చారు. "దీంతో నాకు ఎలాంటి సంబంధం లేదు, నన్ను ఏమీ అడగకండి.. ఏమైనా ఉంటే డిఎంహెచ్ఓ లేదా మెడికల్ సూపరింటెండెంట్‌నే అడగండి" అని దాటవేసే ప్రయత్నం చేశారు.


### వైద్యురాలి దురుసు ప్రవర్తన

సమస్యను ప్రశ్నించిన వారిపై డాక్టర్ లలిత తీవ్ర అహంకారంతో, దురుసుగా ప్రవర్తించడం ఎవరితోనైనా చెప్పుకోండి ఎటువంటి సంబంధం లేదు నాకు నేమ్ ఇందులో పనిచేసే వారి పేర్లు బోర్డుపై ఎందుకు పెట్టలేద రోగులు అడుగుతే నన్ను అడగకండి వైద్యశాఖ మంత్రిని అడగండి అని చెప్పండి?" అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడారు. అంతేకాకుండా, నిబంధనల ప్రకారం ఆసుపత్రిలో ఏర్పాటు చేయాల్సిన 'పరీక్షల నమూనా బోర్డు' ఎందుకు లేదని నిలదీయగా, "ఇక్కడ బోర్డే లేదు" అని సమాధానం దాటవేశారు. ?ప్రజా ఆరోగ్యంపై తెలంగాణ ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధికారుల, వైద్యుల నిర్లక్ష్యం వల్ల నిరుపేద రోగులకు వైద్య సేవలు అందకుండా పోతున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సేవలను పునరుద్ధరించడమే కాకుండా, బాధ్యతరహితంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సస్పెండ్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు.

## రూపారెడ్డి హత్యను ఖండిస్తూ కొవ్వొత్తులతో సంఘీభావం తెలిపిన నర్సంపేట

- పేరెంట్స్ అసోసియేషన్.

**నర్సంపేట ఆగస్టు 20(ప్రజా తీర్పు న్యూస్ ప్రతినిధి వెంకట్ )**



నర్సంపేట: ఈనెల 11న నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలో ఉపాధ్యాయులు రూపారెడ్డి పై జరిగిన హత్యను ఖండిస్తూ ఈరోజు నర్సంపేట పేరెంట్స్ అసోసియేషన్స్ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం నందు కొవ్వొత్తులతో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చదువులమ్మ తోటలో అక్షరాల స్థానంలో కత్తులు మొలుస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు.. విద్యార్థుల్లో పెరుగుతున్న చెడు వ్యసనాలు, నేరప్రవృత్తిపై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పేరెంట్స్ అసోసియేషన్ కమిటీ, ప్రైవేట్ పాఠశాల యజమాన్యం, ఎస్ఎఫ్ఐ, విద్యార్థి సంఘాలు పాల్గొన్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020